మన క్రాంతి


KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి:1 సంచిక:6 గురువారం, డిసెంబర్ 5, 2024 ఎడిటర్ : సందెపల్లి క్రాంతికుమార్ పేజీలు : 8 వెల : 3 రూ/-


## నేటి మాట



ప్రయత్నం చేసి ఓడిపో, కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు

- రవీంద్రనాథ్ ఠాగూరు

# విజయోత్సవాల? విఫలోత్సవాల?



**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒక ఏడాది కావస్తుంది మరి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలైనట్టేనా**

- తెలంగాణ అమరవీరులకు న్యాయం జరగదా?
- ఎంతోమంది మహిళలకు తులం బంగారం ఇచ్చారు?
- ఎంతమంది యువతలకు స్కూటీలు ఇచ్చారు?
- ఎంతమందికి 2500 అందినయా?
- నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందిందా?
- రైతులకు పూర్తిగా రుణమాఫీ అయితదా?
- రైతు భరోసా ఇంకెప్పుడు?

**హైదరాబాద్ :** ఇలా ఒకటి కాదు రెండు కాదు చెప్తూ పోతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 420 మరి ప్రతిపక్షాలు జర్నలిస్టులు అడుగుతుంటే ప్రభుత్వ ఖజానాలో ఖజానా ఖాళీ అయింది గత ప్రభుత్వం అప్పులు చేసింది అని సాకులు చెబుతున్నారు ఈ హామీలు ఇచ్చేటప్పుడు ప్రజలను ఓట్లు అడిగేటప్పుడు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు రాష్ట్రాన్ని 16 లక్షల మిగులు బడ్జెట్ తో ఇస్తే అప్పుల పాలు చేశాడు అని ఎన్నోసార్లు విమర్శలు చేశాడు మరి ఇన్ని హామీలు మనము నెరవేర్చగలమా అని ఎందుకు ఆలోచించ లేకపోయారు ఇప్పుడు గట్టిగా నొక్కి అడిగితేనేమో ఖజానా ఖాళీ అని సాకు చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు ఈ కేసీఆర్ అమరవీరులకు త్యాగాల పునాదుల మీద గద్దనెక్కి కూర్చున్నాడు అంటూ ఎన్నో విమర్శలు చేశాడు మరి తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఇప్పుడు ఘోషిస్తలేవా అసలు తెలంగాణ అమరవీరుల ప్రస్తావన అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఎందుకు రేవంత్ రెడ్డికి గుర్తులేదు. అమరవీరుల స్మారక స్థూపం తాళం చేయి కెసిఆర్ ఇంట్లో ఉందా లేదా కేటీఆర్ జేబులో ఉందా ఎవరు అడ్డం వున్నారు రేవంత్ రెడ్డికి రాజు తలుచుకుంటే దెబ్బలకు కుదువా మరి ఎందుకు రేవంత్ రెడ్డి సంవత్సరం గడిచిన అమరవీరుల స్మారక స్థూపం దగ్గరకు పోలేదు? ఆనాడు అధికారంలో లేనప్పుడు అశోక్ నగర్ లో తన నాయకుడు రాహుల్ గాంధీని వెంటపెట్టుకొని పోయి అక్కడి నిరుద్యోగుల విద్యార్థుల గదవులు పట్టుకొని బతిమిలాడి మేము అధికారంలోకి వస్తే ఉద్యోగాలు ఇస్తామని ముచ్చట్లు చెప్పి గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లకు ఉద్యోగాలు జారీచేసి సంకలు గుద్దుకోవడం ఎంతవరకు సమంజసం?. జీవో 29 వల్ల మా జీవితాలు ఆగమైతున్నాయి అని రోడ్లు ఎక్కిన బీసీ ఎస్సీ ఎస్టీ నిరుద్యోగుల పై లాటి దెబ్బలు దేనికోసం?. పాలకుడు మారాడు కానీ పాలన మారలేదు అని చాలామంది మేధావులు విద్యార్థులు చెబుతున్న మాట ఇకనైనా ఇది గమనించి మారి పాలన కొనసాగిస్తే బాగుంటదేమో.

## లగచర్ల రైతుల సంగతి ఏంది?

**హైదరాబాద్** లగచర్ల లో ఫార్మా కంపెనీ పెట్టము అని వెనక్కి తగ్గిన రేవంత్ రెడ్డి. ఆదానీ దగ్గర విరాళం తీసుకున్న 100 కోట్లు రిటర్న్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి హైడ్రా పనులు నిలిపివేసిన రేవంత్ రెడ్డి. మూసి పునరుజీవనం మాయమర్చిన రేవంత్ రెడ్డి మీ రాజకీయ ఎత్తుగడల కోసం అవతల వారిని చిత్తు చేయడం కోసం వ్యక్తిగత కక్షల కోసం లగచర్ల రైతులు ఎందుకు బలి కావాలి. వెంటనే వారిపై కేసులు ఎత్తివేసి వారిని జైలు నుండి బయటకు వదలాలి నాపైన 150 కేసులు అని చెప్పుకోవడం గొప్పకాదు వారు ఏం తప్పు చేశారు వారు ఎందుకు జైల్లో ఉండాలి రేవంత్ రెడ్డి ఇంటి మీదికి దౌర్జన్యంగా ప్రభుత్వ పెద్దలు పోయి ఇల్లు ఆక్రమిస్తే గుంజుకుంటే తిరగబడడా? కాంగ్రెస్ పార్టీ మంత్రుల ఫామ్ హౌస్ ల పైకి పోయి లాక్కుంటే తిరగబడరా? మరి లగచర్ల గిరిజనులు తిరగబడడంలో తప్పేంటి. వారిపై కేసులు పెట్టడం ఎంతవరకు కరెక్ట్. చాలా అంశాలలో ప్రభుత్వం వెనక్కి ఎలాగైతే తగ్గిందో అలాగే ఈ విషయంలో కూడా



లగచర్ల గిరిజనుల పై పెట్టిన కేసులను వెనక్కి తీసుకొని జైల్లో నుండి బయటకు వదలాలి.

## 'మహా' ఉత్కంఠకు తెర

### - కొత్త సీఎంగా ఫడ్నవీస్


**ముంబై** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఫలితాలు విడుదలై పది రోజులు గడిచినా ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, ఎట్టకేలకు ముఖ్యమంత్రి ఎవరనే దానిపై స్పష్టత వచ్చింది. మహారాష్ట్ర సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర పఢ్నవీస్ పేరు ఖరారైంది. బుధవారం జరిగిన బీజేపీఎల్పీ సమావేశంలో శాసనసభపక్ష నేతగా ఫడ్నవీస్‌ను ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. సీఎం పదవి విషయంలో ఏక్‌నాథ్ షిండే బెట్టు వీడటంతో ఫడ్నవీస్‌కు మార్గం సుగమం అయ్యింది. మహారాష్ట్ర పరిశీలకులుగా వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ సమక్షంలో ఎల్పీ నేతగా ఫడ్నవీస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్‌కు నిర్మలా

2లో..



## హైడ్రా మరో కీలక నిర్ణయం

### - కొత్త ఏడాది నుంచి అమలు




**హైదరాబాద్** గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం 'హైడ్రా' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 300కు పైగా అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. టాలీవుడ్ సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో హైడ్రా పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. ప్రస్తుతం కూల్చివేతలపై హైడ్రా సైలెంట్ అయింది. చెరువులు, కుంటల బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల పరిధి నిర్ధారించిన తర్వాత కూల్చివేతలు చేపట్టనుంది. ఈ క్రమంలో

2లో..

## మీ ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన

### - సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- పెద్దపల్లిలో రూ.1000 కోట్ల పనులకు రేవంత్ శంకుస్థాపన
- గ్రూప్ 4 విజేతలకు నియామక పత్రాలు అందజేత
- ఎకరాతో కోటి రూపాయలు ఎలా సంపాదించవచ్చో చెప్పాలని ఎద్దేవా
- మేం మంచి పనులు చేస్తుంటే ఆశీర్వదిస్తే ఏమవుతుందన్న సీఎం
- బీసీ కులగణనలో పాల్గొనని వారిని సమాజం బహిష్కరించాలని పిలుపు




**పెద్దపల్లి** తెలంగాణ ఉద్యమం మొదలైందే ఉద్యోగాల కోసమని, ప్రజలకు ఉపాధి కోసం మన ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్రం సాధించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవు పెద్దపల్లిలో యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు వర్చువల్‌గా దాదాపు 1000 కోట్లకు పైగా అభివృద్ధి పనులను శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల కోసం మొదలైంది. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను అందించి దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం రికార్డు నెలకొల్పింది. గ్రూప్-4 లో ఎంపికైన 8,084 మందికి యువ వికాసం వేదికపై నియామక పత్రాలు అందించినందుకు సంతోషంగా ఉంది. 25 ఏళ్లలో మోదీ గుజరాత్ లో మొదటి ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా ? చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కు సవాల్ విసిరారు.

### కేసీఆర్ మా నాయకులను జైల్లో పెట్టారు

కరీంనగర్ గడ్డపై కాలు పెట్టినప్పుడల్లా ఒక మాట ఇస్తే నిలబెట్టుకుంటారనే నమ్మకాన్ని కలిగించిన సోనియమ్మ గుర్తుకు వస్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి సోనియమ్మ తెలంగాణ కలను సాకారం చేశారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది మన ఉద్యోగాల కోసం ప్రజలకు ఉపాధి కోసం మన ప్రాంత అభివృద్ధి కోసం. పెద్దపల్లి రైతుల కోసం కొట్లాడితే ఆనాడు మా నాయకులను కేసీఆర్ జైల్లో పెట్టారు. ఆనాడు ఏ ప్రాజెక్టుల కోసం కొట్లాడామో ఆ ప్రాజెక్టులు పూర్తి చేసుకునే అవకాశం మనకు వచ్చింది. ప్రజా పాలన వల్లే రూ.1035 కోట్లతో ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటున్నాం. కడుపు కట్టుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి

2లో..





తెలుగు రాష్ట్రాల్లో స్వల్ప భూప్రకంపనలు

2లో..




పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

2లో..



ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్

2లో..



గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

2లో..



వచ్చే ఏడాది నుంచి పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు

2లో..

# శుక్రగ్రహంపై గ్రహాంతరవాసుల జీవం..?

సూర్యమండలంలో కేంద్రమైన భానుడికి దగ్గరగా ఉన్న రెండవ గ్రహం శుక్రుడు. చంద్రుడి తరువాత శుక్రగ్రహం కూడా రాత్రివేళ ఆకాశంలో ప్రకాశవంతంగా వెలుగులు పంచగలుగుతుంది. సూర్యుడి చుట్టు ఒకసారి తిరగడానికి శుక్రగ్రహానికి 224.7 రోజులు పడుతుంది. ఆకారం, ద్రవ్యరాశి, సూర్యుడి నుండి దూరం మరియు సంఘటనలలో శుక్రగ్రహం మరియు భూగ్రహం ఒకేలా ఉన్నందున శుక్రుడిని భూమి 'సోదర గ్రహం (సిస్టర్ ప్లానెట్)' అంటారు. భూగ్రహం కోట్ల జీవులకు నెలవుగా ఉంది. శుక్రగ్రహంపై కూడా జీవుల ఉనికి ఉందనే ఆధారాలను 14 సెప్టెంబర్ 2020 రోజున అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తల జట్టు వ్యక్తం చేసింది. శుక్రగ్రహం వాతావరణంలో ఆసక్తికలించే అరుదైన రసాయన అణువు "ఫాస్ఫీన్" ఉందని గుర్తించారు. సాధారణంగా జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఫాస్ఫీన్ ఉండడంతో శుక్రుడిపై 'గ్రహాంతరవాసులు లేదా ఏలియన్స్ లేదా ఎక్స్ట్రా టెరెస్టియల్ జీవులు' ఉండవచ్చనే దిశలో పరిశోధనలు సాగుతున్నాయి. ప్రత్యక్షంగా శుక్రుడిపై జీవి ఉనికి గుర్తించినప్పటికీ, దాని వాతావరణంలోని ఆమ్ల మేఘాల సమీపాన రసాయన ఫాస్ఫీన్ ఉండడం ఆశ్చర్యాన్ని మరియు ఆసక్తిని రేకెత్తిస్తున్నదని పరిశోధకులు అంటున్నారు. భూమిపైన ఫాస్ఫీన్‌ను బ్యాక్టీరియా లేదా అసాధారణ పరిస్థితుల మధ్య పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తి చేయగలవు. జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఇలాంటి రసాయన అణువులను శుక్రగ్రహ వాతావరణం కలిగి ఉండటమే ప్రాణుల ' జీవ-సంతకం (బయో-సిగ్నేచర్)' వైపుకు మన దృష్టిని ఆకర్షిస్తున్నాయి. శుక్రగ్రహ జీవుల ఉనికి పట్ల లోతైన అన్వేషణ చేస్తున్న అమెరికాలోని యంఐటి మాలిక్యులార్ ఆస్ట్రోఫిజిస్ట్ 'క్లార సౌసా-సిల్వా' అభిప్రాయం ప్రకారం ఫాస్ఫీన్ ఉనికి మరే ఇతర పద్ధతిలో తయారుకాదని, ప్రాణులకు మాత్రమే దీనిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. శుక్రగ్రహ ఉపరిత వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, కాని గ్రహ ఉపరితలానికి 50 కిమీ ఎత్తున ఉన్న పొరలలో సాధారణ ఉష్ణోగ్రతాపీడనాలతో పాటు సల్ఫ్యూరిక్ ఆమ్లం, కార్బన్‌డైఆక్సైడ్ మరియు స్వల్ప నీటి ఆవిరి ఉండడంతో సహ సూర్యరశ్మి తీవ్రత తక్కువగా నమోదవుతుందని తెలుపుతున్నారు.

ఈ వాతావరణ పరిస్థితులలో ప్రాణులు ఉండే సంభావ్యతలను కొట్టిపారేయలేమని నిర్ధారణకు వస్తున్నారు. ఇలాంటి పరిశోధనా ఫలితాలు అమెరికా 'నాసా' శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించి మరింత లోతైన పరిశోధనలను చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు. రాబోయే రోజుల్లో శుక్రగ్రహం పైకి వెళ్ళగలిగే రోవర్ మిషన్లు కార్యరూపం దాల్చి, అక్కడి సాంపుల్స్ తేగలిగితే ఈ విషయంలో మరింత స్పష్టత రానుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఫాస్ఫీన్ వాయువు విషపూరితమైనదని, రసాయన ఆయుధాల తయారీలో వాడుతారని మనకు తెలుసు. అసాధారణ పరిస్థితులలో మాత్రమే పరిశ్రమలలో తయారు చేయగల దుర్వాసనగల ఫాస్ఫీన్ అణువులో ఫాస్పరస్ పరమాణువుతో మూడు హైడ్రోజన్ పరమాణువుల కలిసి బంధాలు ఏర్పరచుకొని పిరమిడ్ ఆకృతితో ఫాస్ఫీన్ (%ూ%3) ఏర్పడుతుంది. శుక్రుడిపై గ్రహాంతరవాసులు ఉన్నారనే రుజువులు ఖచ్చితంగా లేకపోయినా ఫాస్ఫీన్ వాయు ఉనికి ద్వారా జీవం ఉందనే వాదన బలపడుతోంది. ఈ ఆసక్తికర అంశాన్ని లోతైన పరిశోధనలతో సత్వరమే శుక్రగ్రహంపై జీవ-సంతకం నిర్ధారించబడాలని అందరం ఆశిద్దాం.

# చాలా 'పెద్దమ్మ'





మొక్కితే కరుణిస్తుంది. కోరితే వరమిస్తుంది. ప్రదక్షిణ చేస్తే నీడ్కె నిలుస్తుంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ... మనసున్న తల్లి! ఆలయ ఆవరణలో కాలుపెట్టగానే అమ్మ ఒడికి చేరినంత నిశ్చింత! మహిషాసురుడనే రాక్షసుడు ముల్లోకాల్నీ పీడించేవాడు. యజ్ఞయాగాదుల్ని నాశనం చేసేవాడు. రుషి పత్నుల్ని చెరబట్టేవాడు. ఇంద్రాదులను తరిమి కొట్టేవాడు. త్రిమూర్తులు కూడా ఆ ధాటికి తట్టుకోలేకపోయారు. 'పాహిమాం' అంటూ శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని ఆశ్రయించారు. మహిషుడేం సామాన్యుడు కాడు. మహా బలవంతుడు. అందులోనూ, వరగర్వంతో విర్రవీగుతున్నాడు. మహాశక్తి ముందు రాక్షసశక్తి చిన్నబోయింది. అంతిమ విజయం అమ్మవారిదే! ఆ సుదీర్ఘ పోరాటంలో అలసి సొలసిన మహాశక్తికి కాస్తంత విశ్రాంతి అవసరమనిపించింది. దుర్గమమైన అడవుల్లో...బండరాళ్ల మధ్య కొద్దిరోజులు సేదతీరింది. అదే...జూబ్లీహిల్స్‌లో ప్రస్తుతం పెద్దమ్మ దేవస్థానమున్న ప్రాంతమని స్థానిక ఐతిహ్యం. 'పెద్దమ్మ' అన్న మాట ఏ పురాణాల్లోనూ కనిపించదు. ఏ స్తోత్రాల్లోనూ వినిపించదు. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. కడు పెద్దమ్మ! ఏడు ఎకరాల ఆవరణలో విస్తరించిన ఆధ్యాత్మిక క్షేత్రం...జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి! హైదరాబాద్ నాలుగు వందల సంవత్సరాల ప్రాచీన నగరం. భాగ్యనగర నిర్మాణానికి చాలా చాలా ముందే ...ఆమాటకొస్తే, వేల సంవత్సరాల క్రితమే జూబ్లీహిల్స్ ఆదిమతెగలకు ఆవాసంగా ఉండేదంటారు. వేటే జీవనంగా బతికే ఆ అమాయకులు తమ కులదేవత పెద్దమ్మ తల్లిని భక్తితో కొలిచేవారు.మంచి జరిగితే, నైవేద్యాలిచ్చి అమ్మ సమక్షంలో సంబరాలు జరుపుకునేవారు. చెడు జరిగితే, జంతు బలులతో తల్లికి శాంతులు జరిపించేవారు. కాలప్రవాహంలో ఆ తెగలు అంతరించిపోయాయి. జూబ్లీహిల్స్ అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారింది. కానీ, అలనాటి అమ్మతల్లి ఆనవాళ్లు మాత్రం మిగిలాయి. రెండున్నర దశాబ్దాల క్రితం దాకా.. ఇక్కడో చిన్న ఆలయం ఉండేదట. ఎవరైనా వచ్చి వెలిగిస్తే దీపం వెలిగేది, లేదంటే లేదు. ఆ సమయంలో... రాత్రిళ్లు అమ్మ అడుగుల సవ్వడులు వినిపించేవని స్థానికులు చెబుతారు. భక్తులకు కల్లో కనిపించి ... తనకో ఆలయాన్ని నిర్మించమని ఆదేశించిందట.

**పీజేఆర్ చొరవతో...** కాంగ్రెస్ దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డికి అమ్మవారంటే మహా భక్తి. తల్లి ప్రేరణతో ఆయన ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. 1993లో ప్రారంభమైన నిర్మాణం ఏడాదికల్లా పూర్తయింది. హంపీ విరూపాక్ష స్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఐదు అంతస్తుల ఎత్తులో గర్భగుడి, ఏడంతస్తుల్లో రాజగోపురం, గణపతి - లక్ష్మీ - సరస్వతి ఆలయాలు ప్రాణంపోసుకున్నాయి. నిజానికి, ప్రభుత్వం అప్పట్లో ఇక్కడ ఉన్నతాధికారుల నివాస సముదాయాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. పీజేఆర్ ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. పట్టుబట్టి .. అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. పెద్దమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రులు, శాకంబరి ఉత్సవాలు, ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి మంగళవారం నాగదోష పూజలు చేస్తారు. మాఘశుద్ధ పంచమి నుంచి సప్తమి వరకు వార్షిక రథోత్సవం కన్నులపండువగా జరుగుతుంది. మంగళ శుక్రవారాల్లో పదిహేనువేల మందీ, పర్వదినాల్లో లక్ష మందీ అమ్మవారిని దర్శించుకుంటారు.

# ధర్మ సూత్రధారీ హే మురారీ



'కృష్ణస్తు భగవాన్ స్వయమ్'... కృష్ణుడే పరమతత్త్వం... చరమ లక్ష్యం... ఆయన గురించి చదవడం, చెప్పడం, పాడడం, వినడం... అన్నీ అపురూపమైన అనుభవాలే. 'నీలో లేని చోద్యాలు ఈ ప్రపంచంలో ఏం ఉంటాయి?' అని అక్రూరుడన్నా... 'అటువైపు కృష్ణుడున్నాడు... ఇటువైపు ఎవరున్నారు' అని సంజయుడు హెచ్చరించినా... అవన్నీ పరమాత్మ విరాట్‌రూపాన్ని విశదీకరించే ఉదాహరణలే... క్రియ, బోధ కలగలిసిన అద్భుత తత్త్వం ఆయనది... యుగావసరాలకు అన్వయించుకోదగ్గ మహాగాథ శ్రీకృష్ణుడిది. భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతుడు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచుకోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒకమార్గాన్నే ఎంచుకున్నాడు. కానీ కృష్ణావతారంలో మాత్రం రెండు విధాలుగానూ మనకు ఆయన దర్శనమిస్తాడు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణల్లో భాగవతంలోని కృష్ణుడు ఎవరి సహాయాన్నీ కోరలేదు. స్వయంగా తానే అవతార లక్ష్యం దిశగా సాగిపోయాడు. భారతంలోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. భాగవత కృష్ణుడు విశేష రసజ్ఞ మనోజ్ఞ మూర్తి. భారత కృష్ణుడు అసాధారణ అలౌకిక ప్రజ్ఞానిధి. కృష్ణ కథలో ఈ రెండూ విభిన్న కోణాలు. ఈ రెండు రకాల పాత్రల స్వభావాలు విభిన్నమైనవి, అదే సయమంలో సర్వసమగ్రమైనవి.

**అదే కృష్ణమాయ!** భాగవత కృష్ణుడి బాల్యచేష్టలు ముగ్ధమోహనాలు. అదే సమయంలో లోకకల్యాణాలు. పసిబాలుడు భయంకర రాక్షస మూకలను మట్టుబెట్టినప్పుడు జనం నివ్వెరపోవడం సహజం. అవతార పురుషుడిగా అనుమానించడం సాధారణం. అలాంటి వారిని చిలిపి చేష్టల ముసుగులో ముంచేసేవాడు. ఇది లోకం దృష్టికి సమ్మోహనకరంగా, అదే సమయంలో లోచూపునకు సంక్లిష్టభరితంగా కనిపించేది. గోపబాలురకు చెలికాడిగా, గోపికలకు వెన్నెల వేలుపుగా ఆటపాటలతో అలరించిన అపూర్వ ఘట్టాలను అనుశీలించేటప్పుడు మనం కూడా వారిలా మారిపోవడాన్నే కృష్ణమాయ అంటారు. రమణీయ రసానుభూతులు పంచడంతో పాటు రాక్షస సంహారం కూడా ఆయన చేశాడు. ఒక పురాణ పురుషుడి సర్వసమగ్ర వ్యక్తిత్వానికి ఇది గొప్ప ఉదాహరణ.

**సుస్థిర పాలన కోసం...** భారత కృష్ణుడు ధీరోదాత్తుడు, రాజనీతిజ్ఞుడు, వ్యూహనిర్మాణ చతురుడు, స్ఫూర్తిప్రదాత, మహానేత. ఆయన అవతరించే సమయానికి లోకంలో పరిస్థితులు విషమంగా ఉన్నాయి. కంస, జరాసంధ, కాలయవన, నరక, శిశుపాల, దుర్యోధనాది స్వార్థ పరుల చేతుల్లో అధికారం, సంపద ఖైదీలయ్యాయి. ఇవన్నీ దుష్టుల చేతుల్లో ఉన్నప్పుడు సామాజిక పరిస్థితులు కూడా దయనీయంగా ఉంటాయి. ధర్మంలేని చోట భద్రత, నీతిలేని చోట మనశ్శాంతి ఉండవు. అలాంటి రాజుల చేతుల్లోనుంచి ప్రజలను రక్షించాలి. సువ్యవస్థను స్థాపించాలి. రాజ్యం చిన్నచిన్న ముక్కలుగా చీలిపోయి ఉంది. అరాచకం, అనైక్యత పెరిగిపోయాయి. ఆ దుస్థితిని, క్లిష్టతను పారదోలేందుకు కేంద్ర రాజ్య వ్యవస్థను ఊహించిన, నిర్దేశించిన అద్భుత రాజనీతిజ్ఞుడు శ్రీ కృష్ణుడు. ధర్మం తప్పిన రాజులందరినీ స్వయంగానో, పాండవుల చేతనో తుదముట్టించాడు. తాను రాజ్యాధికారం కోరుకోకుండా ధార్మిక చింతనాశీలురను పాలకులుగా ఎంచి, రూపొందించి సుపరిపాలనా కేంద్ర వ్యవస్థను నిర్మించాడు. ధర్మజుని నాయకునిగా తీర్చిదిద్దిన నాయక నిర్ణేత శ్రీకృష్ణుడు.

**యుద్ధం కూడా యజ్ఞమే!** భగవద్గీత ఆవిర్భావం కూడా ఈ యుగావసరమే. అడవిలో ముక్కు మూసుకుని కూర్చున్న సర్వసంగపరిత్యాగి తన శిష్యులకు ఏకాంతంగా నూరిపోసిన ధర్మోపదేశం కాదిది.. పద్దెనిమిది అక్షౌహిణల మహాసైన్యం యుద్ధరంగంలో మోహరించి, కయ్యానికి కాలుదువ్వుతున్న ఉత్కంఠ స్థితి. తాత్కాలిక నిర్వేదానికి గురై ధర్మసంకటంలో పడిన మహాయోధుణ్ణి కార్యోన్ముఖుణ్ణి చేసేందుకు ప్రవచించిన ఉపదేశం. ఈ లోకానికంతటికీ వర్తించే ధీరవచనం. గీతాచార్యుడిగా శ్రీకృష్ణుడి వ్యక్తిత్వం శిఖరసమానమైంది. ఆయుధాన్ని పట్టనని ప్రకటించిన శ్రీకృష్ణుడు, భీమార్జునులను ఆయుధాలుగా మలుచుకుని కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని సాగించాడు. యుద్ధాన్ని క్రతువు అన్నాడు పరమాత్మ. క్రతువు అంటే యజ్ఞం. 'న మమ' అనుకోవడం యజ్ఞంలో ప్రధానాంశం. 'నాది కాదు' అని ఆ మాటకు అర్థం. ఏం చేసినా, ఏం పొందినా 'న మమ' అనే భావనతో ఉండడం యోగి లక్షణం. అహంకార, మమకారాలను ఆహుతి చేసే మహోన్నత పరిణత త్యాగశీలతనే కృష్ణుడు కర్మయోగం పేరిట అర్జునుడికి బోధించాడు. అది ఎప్పటికీ, సర్వమానవాళికీ అనుసరణీయం. కృష్ణా! ఓ మాట అడుగుతాను. నిజం చెబుతావా...? మనం ఆపదలో ఉన్నప్పుడు అడగకపోయినా వచ్చి మనకు సాయం చేసేవాడే స్నేహితుడని నువ్వే చెప్పావు కదా. మరి పాండవులు అన్ని కష్టాల్లో కూరుకుపోయినప్పుడు నువ్వేం చేస్తున్నావు? నువ్వు చెబితే ధర్మరాజు జూదం ఆడేవాడు కాదు కదా? లేదా నువ్వే ధర్మరాజు పక్షాన ఆడి అతడిని గెలిపించవచ్చుకదా. మరి నువ్వెందుకు అలా చూస్తుండిపోయావు? అంటూ నేరుగా కృష్ణుడినే అడిగాడు ఉద్ధవుడు. మరొకరైతే కృష్ణుడిని ఈ ప్రశ్న అడగటానికి కూడా ధైర్యం చేసేవారు కాదు. కానీ, ఇక్కడ అడిగినవాడు ఉద్ధవుడు. కృష్ణుడికి పరమ ప్రాణమిత్రుడు. రూపంలో కూడా అచ్చం కృష్ణుడిలాగా ఉండేవాడు. ఎంతటి ప్రాణమిత్రుడంటే నిద్రలో కూడా కృష్ణుడి పేరునే కలవరించేవాడు. అంతటి మిత్రుడు అడిగేసరికి శ్రీకృష్ణుడు కూడా మొహమాటం లేకుండా సమాధానం చెప్పాడు. ఉద్ధవా! విజయం ఎప్పుడూ వివేకవంతుడినే వరిస్తుంది. దుర్యోధనుడు వివేకవంతుడు. అందుకు ఆటలో నైపుణ్యం ఉన్న శకునితో తన ఆట ఆడించాడు. ధర్మరాజు మాత్రం తానే ఆట ఆడాలని అనుకున్నాడు. పైగా నేను అటువైపు రాకూడదని కోరుకున్నాడు. అందుకే అతడు పిలిచేవరకు రాకూడదని నిశ్చయించుకున్నా. పిలిస్తే మాత్రం తప్పకుండా వెళ్లేవాడిని అన్నాడు. అంటే కృష్ణా! తీవ్రమైన ఆపదల్లో కూరుకుపోయి పిలిస్తే గానీ రావా అంటూ మరోప్రశ్న వేశాడు ఉద్ధవుడు. మిత్రమా! జీవితంలో ప్రతిదీ కర్మానుసారమే జరుగుతుంది. నేను పక్కన ఉండి చూస్తుంటాను కానీ కర్మను మార్చలేను అన్నాడు కృష్ణుడు. అదేంటి కృష్ణా! నీ భక్తుల పక్కనే ఉంటూ వారు ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకుంటావా? అన్యాయం కదూ అన్నాడు ఉద్ధవుడు. కృష్ణుడు నవ్వుతూ... మిత్రమా! నేను పక్కన ఉన్నాననే భావన ఉంటే అసలు తప్పే చెయ్యరు కదా భక్తులు అన్నాడు. తత్త్వం బోధపడింది ఉద్ధవుడికి. ఇంకా ఎన్నో సందేహాలు అడిగాడు. అన్నిటికీ తృప్తిగా సమాధానాలు చెప్పాడు పరమాత్మ. అవతార పరిసమాప్తి కాలంలో ఉద్ధవుడి పేరు మీద లోకం తన మీద వేసే నిందలు, వేసే ప్రశ్నలన్నింటికీ పరమాత్మ సమాధానం చెప్పాడు. ఈ సమాధానాల సమాహారమే 'ఉద్ధవగీత'గా ప్రసిద్ధిపొందింది.

**ఆ అయిదు భావాలు...** శ్రీకృష్ణుడు లీలామానుష రూపుడు. మానవుడిగా, దైవంగా మార్చిమార్చి తన వైభవాన్ని ప్రదర్శించాడు. శాంత, దాస్య, వాత్సల్య, సఖ్య, మధుర భావాలను భక్తులు భగవంతుడిని చేరుకునే సులభ మార్గాలుగా భావించాలి. వాటిని స్వయంగా శ్రీకృష్ణుడి జీవితంలో కూడా మనం చూడొచ్చు.

**శాంతం:** ఎంత ఉద్రిక్త పరిస్థితుల్లోనైనా నందనందనుడు శాంతంగా వ్యవహరించాడు. శిశుపాలుడు నిండు సభలో అవమానపరిచి అనరాని మాటలు అంటున్నా ప్రతిఘటించలేదు. ఉద్రేకపడలేదు. భీష్మాదులు శిశుపాలుడిని హెచ్చరిస్తున్నా తాను మాత్రం పౌరుషానికి పోలేదు. ఇచ్చిన మాట ప్రకారం నూరు తప్పులను శాంతంగానే కాచాడు.

**దాస్యం:** పెద్దల వద్ద వినయ విధేయతలతో ఉండడమే దాస్యభావం. దేవాదిదేవుడైనా అగ్రజుల వద్ద అణకువగానే మెలిగాడు. గురువు సాందీపుని వద్ద బంటులా పనిచేశాడు. రేపల్లెలో గోవుల కాపరిగా ఆ మూగజీవాలనూ సేవించాడు. అందుకే దాస్యంలో ఆయనను మించిన దివ్యాంశుడు లేరంటారు.

వాత్సల్యం: చిన్న వాళ్లతో ప్రేమగా, ఆదరంగా ఉండడం వాత్సల్యం. ధీరగంభీరుడైన దేవకీపుత్రుడు వాత్యల్యానికి కూడా మారుపేరు. తనను ఆశ్రయించిన వారిని ఆదుకోవడంలో ఆయనను మించిన కరుణామూర్తి మరొకరు కానరారు. ద్రౌపది 'అన్నా! నీవే దిక్కు' అన్నందుకు నిండు సభలో ఆమె గౌరవాన్ని కాపాడాడు. సుయోధనుడు రాజభోగాలను సిద్ధంచేసినా, విదురుని ప్రేమపూర్వక ఆహ్వానాన్నే మన్నించాడు.

**సఖ్యం:** సన్నిహితులతో, స్నేహితులతో ప్రేమగా ఉండడం సఖ్యం. సఖ్యభావంతో సన్నిహితుల హృదయాల్లో నిలిచిపోయాడు ఈ హృ షీకేశుడు. చిన్ననాటి స్నేహితుడు కుచేలుడు నిరుపేదైనా, సతీ స మేతంగా అతని పాదాలు కడిగి ఆ జలాన్ని తన తలపై చలు ్లకు న్నాడు. ఆయన తెచ్చిన అటుకులనే మధురపదార్థాలుగా స్వీక రించాడు. ఇకఅర్జునుడికిఇష్టసఖుడిగాతుదివరకువెన్నంటి కాపాడాడు.

**మధురభావం:** తనను ఆరాధించే వాళ్లతో అంతే ఆరాధనతో ఏకమైపోవడం మధురభావం. గోపికలను మధురభావంతో ముంచెత్తి వాళ్లను అనేక లీలల్లో ఓలలాడించాడు. వారికి అలౌకికమైన ఆనందాన్ని అందిస్తూనే అంతిమంగా వారికి మోక్షాన్ని ప్రసాదించాడు. మధురభావం పరమాత్మ ఏ ఇతర అవతారంలోనూ కనిపించదు.

# చందన రూపుడు.. సింహాచలేశుడు





దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీనరసింహస్వామి ఇక్కడ కొలువై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

**ఆలయ చరిత్ర-స్థల పురాణం :** స్వయంభూవైన సింహాచల శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అద్భుతమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందర్భాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగువేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందర్భాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

**ప్రధాన పూజలు :** 1. స్వామి వారి నిత్యకల్యాణం: టిక్కెట్టు ధర రూ.1000, రోజూ జరిగే ఈ సేవలో స్వామివారి పట్టు శేష వస్త్రం, చీర, రవికె, 80 గ్రాముల బరువు ఉండే 6 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు, ఆరుగురికి ఉచిత దర్శనం, అన్నదానంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తారు.

2. స్వర్ణ పుష్పార్చన: టిక్కెట్టు ధర రూ.1116, ప్రతి గురువారం ఉదయం 7 గంటల నుంచి గంటపాటు జరుగుతుంది. పాల్గొన్న వారికి కండువా, రవికె, 2 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు ఉచితంగా అందజేస్తారు.

**ఇతర సేవల ధరలు** సహస్రనామార్చన: రూ.200, అష్టోత్తర శతనామార్చన: రూ.100, లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన: రూ.50, గరుడ సేవ: రూ.300, కప్పస్తంభ ఆలింగనం: రూ.25, లక్ష్మీనారాయణ వ్రతం: రూ.50, గోపూజ: రూ.50 గోసంరక్షణ పథకం విరాళం: రూ.1116, పశువుకట్టు: రూ.15, అన్నప్రాశన, అక్షరాభ్యాసం: రూ.50. ద్విచక్రవాహన పూజ: రూ.100, కారు పూజ: రూ.200

కేశఖండన: రూ.10

**టిక్కెట్లు దొరికే స్థలాలు:** అన్ని పూజా టిక్కెట్లు ఆలయంలోని కప్పస్తంభం వద్ద ఇస్తారు. రూ.100 దర్శనం టిక్కెట్లను గాలిగోపురం వద్ద ప్రత్యేక కౌంటర్లో ఇస్తారు. రూ.20 టిక్కెట్లు క్యూలైన్ల మధ్యలోనే ఇస్తారు.

**ప్రసాదాల ధరలు :** లడ్డూ(80గ్రాములు): రూ.5, పులిహోర : రూ.5, చక్కెర పొంగలి: రూ.3, రవ్వ లడ్డూ : రూ.2, దర్శన వేళలు , ఉదయం 6.30 నుంచి 11.30 వరకు సర్వదర్శనం, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు రాజభోగం సందర్భంగా అరగంట పాటు దర్శనాలు నిలుపుదల చేస్తారు. మధ్యాహ్నం 12 నుంచి 2.30 వరకు సర్వదర్శనం. మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు పవళింపు సేవ. దర్శనాలు ఉండవు . సాయంత్రం 3 నుంచి రాత్రి 7 వరకు సర్వదర్శనం. రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన. దర్శనాలు లభించవు. రాత్రి 8.30 నుంచి 9 వరకు సర్వదర్శనం. రాత్రి 9.00 పవళింపు సేవ జరిగి తలుపులు మూసివేస్తారు. మరలా ఉదయం 6.30కి యథావిధిగా దర్శనాలు లభిస్తాయి. దర్శనం టిక్కెట్ల ధరలు,రూ.100 గాలిగోపురం నుంచి అంతరాలయంలోకి ప్రవేశం. రూ.100 అష్టోత్తరం టిక్కెట్టు. అంతరాలయంలో గోత్రనామాలతో పూజ చేస్తారు. రూ.20 సాధారణ క్యూలైన్ల నుంచి ఆలయంలోకి ప్రవేశం.

**రవాణా సౌకర్యం :** సింహాచల క్షేత్రం విశాఖపట్నం ద్వారా నౌకా, రైలు, రోడ్డు, విమాన మార్గాల్లో అనుసంధానమై ఉంది. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కేవలం 11 కి.మీ, విశాఖ ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి 11 కి.మీ, విశాఖపట్నం బస్ స్టేషన్ నుంచి 12 కి.మీ దూరంలో ఉంది. సింహాచలానికి 5 కి.మీల దూరంలో గోపాలపట్నం వద్ద సింహాచలం రైల్వే స్టేషన్ కూడా ఉంది. ఆయా ప్రాంతాల నుంచి సింహాచలానికి విస్తృత రవాణా సదుపాయం ఉంది. అన్ని చోట్ల నుంచి నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా వుంది. సింహాచలం కొండ దిగువ నుంచి ఎగువకు మాత్రం సింహాచలం దేవస్థానమే ప్రత్యేక వాహనాలను నడుపుతోంది. సొంత వాహనాలు ఉంటే నామమాత్రపు (రూ.10) టోల్ రుసుము చెల్లించి ఆ వాహనాల్లోనే చేరుకోవచ్చు. కొండ పైకి చేరుకునేందుకు దేవస్థానం వారు నాలుగు, ఆర్టీసీ వారు 20 బస్సులు నడుపుతున్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. ఇక చందనోత్సవం, గిరి ప్రదక్షిణ, ముక్కోటి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో ఆర్టీసీ మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడుపుతుంది. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా స్వామివారి ఆలయ గాలిగోపురం పక్కన లిఫ్టు సౌకర్యం ఏర్పాటు చేశారు.

**వసతి వివరాలు :** కొండపై సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే పలు సత్రాలు ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చందన టూరిస్టు రెస్ట్ హౌస్, తితిదే సత్రాలు ఉన్నాయి. కొండ కింద పలు ప్రైవేటు వసతి గదులు అందుబాటులో వున్నాయి.

**ఇతర దర్శనీయ స్థలాలు :** ఆండాళ్ సన్నిధి(గోదాదేవి), సింహవల్లీ తాయారు సన్నిధి, లక్ష్మి నారాయణ సన్నిధి, త్రిపురాంతక స్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీసీతారామస్వామి ఆలయం, గంగాధర, అడివివరం గ్రామం నుంచి 3 కి.మీల దూరంలో భైరవస్వామి సన్నిధి, కొండ దిగువన వరాహ పుష్కరిణి, కొండ మెట్ల మార్గంలో ఆంజనేయ స్వామి ఆలయం, కొండపై శ్రీకృష్ణదేవరాయలు వేయించిన విజయ స్థూపం, సింహాచలానికి 8 కి.మీ దూరంలో శ్రీమాధవ స్వామి, వేణుగోపాల స్వామి, మల్లికార్జున స్వామి ఆలయాలు ఇక్కడికొచ్చే పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

**పరిసరాల్లోని దర్శనీయ స్థలాలు :** ఇక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా పేరున్న విశాఖపట్నం, భీమిలి బీచ్, తొట్లకొండ బౌద్ధారామం, తదితరాలు ఉన్నాయి. ఇవి కాక, ఆంధ్రా వూటీగా పేరున్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, బొర్రా గుహలు, అరకులోయ (సుమారు 100 కి.మీ) వెళ్లడమూ సౌలభ్యంగా ఉండటం సింహాచలం వచ్చే పర్యాటకులకు కలిసొచ్చే అంశాలుగా చెప్పుకోవచ్చు.

# ఫ్యాన్ కింద ఉక్కపోత...

**ఏలూరు :** వైసీపీ క్రమంగా ఖాళీ అవుతోందా? సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ఫ్యాన్‌కు గుడ్ బై చెప్పే పనిలో పడ్డారా? రేపో మాపో మాజీ మంత్రి ఒకరు సైకిల్ ఎక్కుబోతున్నారా? టీడీపీ అధినేత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.వైఎస్ ఫ్యామిలీకి అత్యంత సన్నిహితులుగా మెలిగిన కీలక నేతలు ఆ పార్టీకి రాం రాం చెప్పేస్తున్నారు. ఇప్పటికే మోపిదేవి, బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి నేతలు గుడ్ బై చెప్పే తమ దారి చూసుకుంటున్నారు. మోపిదేవి సైకిల్ ఎక్కేశారు. బాలినేని జనసేన పంచన చేరిపోయారు. మిగతా నేతలు సైతం తలోదారి చూసుకునే పనిలో నిమగ్నమయ్యారు.నేతలు వెళ్లిపోవడాన్ని ముందుగానే గమనించారు మాజీ సీఎం జగన్. ఈ క్రమంలో సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. అందుకు సంబంధించి ముహూర్తం కూడా పెట్టేసుకున్నారు. వారంలో రెండురోజుల పాటు జిల్లాల్లో మకాం వేయనున్నారు. ఇటు కేడర్.. అటు నేతలతో భేటీ అవ్వాలని నిర్ణయించుకున్నారు అధినేత.వైసీపీ కదలికలను ముందుగానే పసిగట్టాయి కూటమి పార్టీలు. ఈ క్రమంలో వైసీపీ కీలక నేతలతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు మంతనాలు మొదలుపెట్టారు. వైఎస్ ఫ్యామిలీకి అత్యంత సన్నిహితుడిగా ఉండే మాజీ మంత్రి ఆళ్ల నాని మరో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది.మాజీ మంత్రి ఆళ్ల నాని రెండు నెలల కిందట వైసీపీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ తర్వాత తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. టీడీపీ కీలక నేతలతో ఆయన మంతనాలు సాగించారట. ఇటు ముఖ్యమంత్రితో, అటు నారా లోకేష్‌తో జరిపిన మంతనాలు ఫలించినట్లు సమాచారం.మంత్రి వర్గం సమావేశం తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారట ఆళ్ల నాని. ఆళ్ల నాని చేరికను కొందరు టీడీపీ నేతలు వ్యతిరేకిస్తున్నారు. వైసీపీ హైకమాండ్ ఆదేశాలతో చంద్రబాబు కుటుంబాన్ని సోషల్ మీడియాలో దారుణంగా కించపరిచారని గుర్తు చేస్తున్నారు. కార్యకర్తలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే రావాలన్నది ఆయా నేతల డిమాండ్.మరోవైపు భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసరావు సైతం టీడీపీతో మంతనాలు సాగించినట్టు వార్తలు వస్తున్నాయి. రీసెంట్ ఐటీ దాడులు జరగడంతో ఆయన సైలెంట్ అయ్యారని, రేపో మాపో ఆయన కూడా సైకిల్ ఎక్కడ ఖాయమనే ప్రచారం బలంగా సాగుతోంది.ఇదేకాకుండా? వైసీపీలోని కొందరు నేతలు కూటమి పార్టీల నేతలతో అంతర్గతంగా చర్చలు జరుపుతున్నారట. ఈ నెలల్లో ఆయా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. అదే జరిగితే సంక్రాంతికి ముందే వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని అంటున్నారు.ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఫ్యాన్ పార్టీ నేతలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. మునిగిపోయే నావలో ఉండే బదులు.. ముందుగానే బయటపడితే బెటరనే వాదనలో చాలామంది నేతల్లో వినిపిస్తోంది. ఈ లెక్కన వైసీపీలో ముసలం మొదలైందనే చెప్పవచ్చు.

## 3వ విడత నామినేటెడ్ పోస్టుల లిస్ట్... రెడీ

**విజయవాడ :** మూడో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..చర్చించినట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘంగా భేటీ అయిన ఇద్దరు నేతలు అనేక అంశాలపై చర్చించారు. దీనిలో నామినేటెడ్ పోస్టుల వ్యవహారం కూడా ప్రధానంగా చర్చకు వచ్చినట్లు చెబుతున్నారు. రెండు జాబితాల్లో జనసేన, బీజేపీల కంటే..టీడీపీ నేతలకే ఎక్కువగా పదవులు దక్కాయి. అయితే టీడీపీ నుంచి ఇంకా న్యాయం జరగలేదంటూ..మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు అసంతృప్తిలో ఉన్నారట. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..నామినేటెడ్ పోస్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇక అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు.

ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..నామినేటెడ్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు.దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్, ఆప్కాబ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కార్పొరేషన్, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ పదువులు ఇంకా భర్తీ కాలేదు. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి

ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారు.ఇలా ఆశావహులు చాలా మంది ఉన్నారు. ఇందులో ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కొందరు నేతలు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారనేది మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## ఏపీలో ఉచిత విద్యుత్ స్కీమ్..

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఒక్కొక్క పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సిద్ధమైంది. తాజాగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ పథకాన్ని తొలగించినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ప్రభుత్వం తెలిపింది. వెంటనే పలు మార్గదర్శకాలను పాటిస్తే, ఉచిత విద్యుత్ పథకంతో లబ్ది పొందవచ్చని విద్యుత్ శాఖ కూడా ప్రకటించింది. గత వైసీపీ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూర్చింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, పథకాన్ని రద్దు చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారంలో వాస్తవం లేదని, లబ్దిదారులు కంగారు పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, 10547 మంది కొత్త లబ్దిదారులు అర్హత సాధించి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్నారట.గతంలో మాజీ సీఎం జగన్ ప్రయోగించిన ఆరు అంచెల కోత విధానం వల్ల రాష్ట్రంలో చాలా మంది పేదలు సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోయారని టీడీపీ విమర్శలు చేస్తోంది.

వారిలో ఎస్సీ, ఎస్టీలు కూడా ఉన్నారని, అటువంటి వారిని గుర్తించి లబ్దిదారులుగా తమ ప్రభుత్వం గుర్తిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అయితే ఇంకా ఎవరైనా అర్హత ఉండి కూడా, పథకం వర్తించకపోతే పలు మార్గదర్శకాలు పాటించాలని విద్యుత్ శాఖ కోరుతోంది.మొదటగా అర్హులు తమ దగ్గరలోని మీ సేవ కేంద్రాలను గాని, విద్యుత్ కార్యాలయాల్లో గానీ కుల ధ్రువీకరణ పత్రం అందజేస్తే చాలు ఈ పథకం మీకు వర్తిస్తుంది. అనంతరం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను మీరు పొందగలుగుతారు. ఎప్పటిలాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతుందని, అర్హులు ఈ విషయాన్ని గమనించి వెంటనే విద్యుత్ కార్యాలయాలను సంప్రదించాలని వారు కోరారు. మరెందుకు ఆలస్యం.. వెంటనే మీ కుల ధృవీకరణ పత్రం తీసుకువెళ్లండి.. ఉచిత విద్యుత్ పొందండి.

## ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్యాయత్నం...

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలోని పుల్లారెడ్డి వీధికి చెందిన ఆదిలక్ష్మి, ఓబులేసుల కుమార్తె అయిన నందిని (13) బుధవారం చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఒక ప్రైవేట్ స్కూల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థినిని తల్లి పరీక్షలకు వెళ్ళమని మందలించడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గమనించి పాపను ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు.



# ఆంధ్ర

# కాకినాడ నుంచి ద్వారంపూడి గాయబ్

**కాకినాడ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమ దందాలు యథేచ్ఛగా కొనసాగాయన్న ఆరోపణలున్నాయి.తాజాగా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కొరడా ఝులిపించారు. పవన్‌కళ్యాణ్ ఎన్నికల ప్రచార సమయంలోనే కాకినాడ ఫోర్టులో అక్రమాలు, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడాయనే స్వయంగా బరిలోకి దిగడంతో ఇక ద్వారంపూడి దందాలకు చెక్ పడినట్లే అంటున్నారు.ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి.. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే అయిన వైసీపీ నాయకుడు.. ఒకప్పుడు కాకినాడ. ఆయన అడ్డా. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు అతని హవా నడిచింది. అధికారంతో పాటు వ్యాపారాలు చేసుకుంటూ రాష్ట్ర రాజకీయాలను శాసించే పరిస్థితి. ప్రస్తుతం పరిస్థితి మారింది. ఎప్పుడైతే ఆ నేత తలరాతను మార్చేలా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిజ్ఞ చేశారో అక్కడ నుంచి సీన్ మారింది. వైసీపీ ఘోరఓటమి తర్వాత వరుసగా వస్తున్న విమర్శలు, ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారంట. ఉన్న కేసుల మెడ చుట్టూ బిగుసుకుంటుంటే.. కనీసం అధిష్టానం కూడా పట్టించుకోకపోవటం మరింత కుంగదీసే అంశంగా మారిందంట.వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టును బేస్ చేసుకుని ద్వారంపూడి అక్రమ వ్యాపారాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఆ క్రమంలో కాకినాడ ఫోర్టు పేరు వినగానే ఎవరికైనా మొదట గుర్తుకు వచ్చేది ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేరే. రేషన్ బియ్యం అక్రమ రావాణాతో కోట్లు వెనకేశారన్న ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. కాకినాడలో ద్వారంపూడి తన పతనాన్ని తానే రాసుకున్నారని రాజకీయనిపుణులు అభిప్రాయం వ్యక్తం అవుతుంది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేయటంతో పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని సందర్భాల్లో జనసైనికులపైనా దాడులు చేయించారనే వార్తలు వినిపించాయి. ఓ అడుగు ముందుకేసిన ఆ మాజీ ఎమ్మెల్యే.. పిఠాపురంలో పవన్ కల్యాణ్‌ను ఓడించి తీరుతామని చాలెంజ్ చేశారు. ముద్రగడ పద్మానభంతో కలిసి పిఠాపురంలో జనసేనానిని ఓడించడానికి సర్వ శక్తులు ఒడ్డారు. పవన్‌ని సామాజికవర్గం పరంగా, పర్సనల్‌గా టార్గెట్ చేస్తూ నానా హడావుడి చేశారు. ఆ క్రమంలో మొదటి నుంచి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తీరుపై పవన్‌కల్యాణ్ ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో పవన్.. ద్వారంపూడిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఆయన చేస్తున్న ఇల్లీగల్ వ్యాపారాలు చేస్తున్నారని.. ఆయన ఆటలు సాగనివ్వమంటూ హెచ్చరించారు. ద్వారంపూడి అధ:పాతాళానికి తొక్కేస్తానని.. లేకుండా పేరు మార్చుకుంటానంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు.ముఖ్యంగా జగన్ అధికారంలో ఉన్నంత కాలం ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కాకినాడ పోర్టును తన అవినీతికి ద్వారంగా మార్చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మళ్లీ గెలుస్తామన్న ధీమాతో ద్వారంపూడి ఇష్టానుసారం చెలరేగిపోయారు. తీరా చూస్తే ఎన్నికల్లో సీన్ పూర్తిగా రివర్స్ అయింది కూటమి ఘన విజయం సాధిస్తే.. జగన్ పార్టీ కనీసం విపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అత్యంత అవమానకర రీతిలో 175 స్థానాలకు గానూ కేవలం 11 స్థానాలలోనే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కాకినాడ నుంచి ద్వారం పడి చంద్రశేఖరరెడ్డి ఘోర పరాజయాన్ని చవి చూశారుకూటమి అధికార పగ్గాలు చేపట్టిన తరువాత పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్ కాకినాడ బియ్యం మాఫియాపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కొన్ని రోజుల పాటు కాకినాడలోనే మకాం వేసి రేషన్ బియ్యం అక్రమరవాణాను నిరోధించగలిగారు. ఈ క్రమంలో ఆయన పలు గోదాముల్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్నీ సీజ్ చేశారు. రేషన్ బియ్యం పోర్టుకు వెళ్లే మార్గాలపై నిఘా వేసి నియంత్రించారు. దీంతో కాకినాడలో బియ్యం మాఫియా కొంత కాలం సైలెంట్ అయిపోయింది. ఈ మాఫియా డాన్ ద్వారంపూడే అన్నది ఓపెన్ సీక్రెట్టే.జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లే వ్యవస్థలను గుప్పిట పెట్టుకుని తన బియ్యం దందాను యథేచ్ఛగా సాగించిన ద్వారం పూడి తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కొద్ది కాలం సైలెంట్ గా ఉన్నారు. ఇప్పుడు మళ్లీ తన దందాను ప్రారంభించారని తాజా పరిణామాలను బట్టి అవగతమౌతోంది. ఇటీవల వేల టన్నుల అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న ఓడ పట్టుబడింది.ఆ క్రమంలో కాకినాడ పోర్టులో పవన్‌కల్యాణ్ పర్యటించారు. యాంకరేజ్ పోర్టులో బార్జిలో తనిఖీలు చేశారు. అందులో పట్టుబడిన బియ్యాన్ని పరిశీలించారు. నేరుగా పవన్ బార్జి ఎక్కి బియ్యం ప్లేటులో వేసి పరిశీలించారు. రేషన్ బియ్యం ఆనవాళ్లను గుర్తించారు. అక్కడే ఉన్న డీఎస్‌వో, కలెక్టర్, పోర్టు అధికారి, ఇతర అధి కారులపై తీవ్రంగా మండిపడ్డారు. రేషన్ మాఫి యాకు మీరంతా సహకరించకపోతే ఇలా ఎలా దేశాలు దాటిపోతోందని శివాలెత్తారు. ఉద్యోగాలు చేస్తున్నారా.. మాఫియాకు వంత పాడుతున్నారా? అంటూ మండిపడ్డారు. తర్వాత అక్కడినుంచి డీప్‌వాటర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి టగ్ ఎక్కి సముద్రంలోకి వెళ్లారు.ఆయన టగ్ ఎక్కి తొమ్మిది నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న పశ్చి మ ఆఫ్రికా నౌక స్టెల్లా ఎల్ పనామా వద్దకు బయ లుదేరారు.

## కాకినాడ పోర్టుపై గట్టిగా నిఘా

**కాకినాడ :** సీజ్ ది షిప్ ట్రెండింగ్ టాపిక్ అయింది. కాకినాడ పోర్టు పరిశీలనలో భాగంగా సీజ్ ది షిప్ అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు ట్రెండింగ్‌గా మారాయి. అయితే పవన్ చెప్పినంత ఈజీగా షిప్‌ను సీజ్ చేయడం సాధ్యం కాదని, అంతర్జాతీయంగా ఈ ప్రభావం ఉంటుందన్న చర్చ జరిగింది. అయితే షిప్‌ను ఆపే అధికారం కస్టమ్స్ అధికారులకు ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ స్టేట్‌మెంట్ ఇచ్చే వరకే పవన్ కామెంట్ మీద రాజకీయ రచ్చ కంటిన్యూ అయింది. పవన్ టూర్ మీద వైసీపీ సెటైర్లు వేస్తోంది. రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలుతున్నది నిజమని.. దాన్ని అరికట్టడంలో విఫలమైనట్లు ఒప్పుకున్నారని విమర్శిస్తోంది. రేషన్ బియ్యం తరలింపు జాతీయస్థాయి కుంభకోణమంటున్నారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. సీబీఐతో విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు.చంద్రబాబుతో పవన్ భేటీ..తర్వాత మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు చర్చలతో..కాకినాడ పోర్టుపై నిఘా పటిష్టం చేయబోతున్నారు.ఓ సీనియర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ సెక్యూరిటీ టీమ్‌ను పెట్టి.. అడుగు తీసి అడుగు వేయాలంటే కూడా పోలీస్ కనుసన్నుల్లోనే జరిగేలా పావులు కదుపుతోందట. షిప్ సీజ్..అధికారుల వైఫల్యం..ఈ హడావుడి కంటే పోర్టు మీదే ఓ కన్నేసి పెడితే..అందరి లెక్కలు తేలుతాయని భావిస్తున్నారట. ప్రత్యేక భద్రతా అధికారి పర్యవేక్షణలో నిఘా పెడితే..కాకినాడ పోర్టులో జరుగుతోన్న దందా అంతా బయటికి వస్తోందని అనుకుంటుంటోందట.ప్రత్యేక భద్రతా వ్యవస్థ..డేడికేటెడ్‌గా పోర్టులోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. లోకల్ పోలీస్‌లు వెళ్లి పర్యవేక్షణ పెట్టడం కంటే.. ఓ స్పెషల్ టీమ్ 24 హావర్స్ పోర్టులోనే విధులు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారట. అలా పోర్టులో ఏం జరిగిన వెంట వెంటనే తెలిసిపోయేలా.. ప్రతీ అక్రమ దందాకు అక్కడే చెక్ పెట్టేలా పకడ్బందీ వ్యూహం రెడీ చేస్తున్నారట.ఇప్పటికే బియ్యం లోడ్‌తో పట్టుబడిన షిప్ సీజ్ తమ అధీనంలోనే ఉందని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లై..పోర్ట్, కస్టమ్స్ అధికారులతో టీమ్ ఏర్పాటు చేసి..రెండు రోజులు ప్రత్యేక టీమ్‌లతో క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు. ఎక్కడెక్కడి నుంచి బియ్యం పోర్టుకు చేరుతున్నాయో..లింకులు ఏంటో బయటికి తీసేందుకు రెడీ అవుతున్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపే విషయంలో తగ్గేదేలే అంటోంది ఏపీ సర్కార్. కాకినాడ పోర్టులో భద్రతను పటిష్టం చేయాలని డిసైడ్ చేసింది. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై మంత్రులు జరిపిన సమీక్షలో కీలక విషయాలు తెలిశాయట. కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు చాలామంది రైస్ మాఫియాకు సహకరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.అధికారుల సహకారం వల్లే గ్రామీణ స్థాయి నుంచి పోర్టు వరకు బియ్యం సరఫరా జరుగుతుందని ఆరా తీసినట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యం విదేశీ ఎగుమతులకు అడ్డాగా తయారైన కాకినాడ పోర్టులోనే..బియ్యం రీసైక్లింగ్ కూడా జరుగుతుందట. పోర్టులోని గోదాములను లీజుకు తీసుకుని రేషన్ బియ్యాన్ని నూకలు చేయడం, పాలిష్ పట్టి సిల్కీ రైస్‌గా మార్చడానికి యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారట. దీంతో పోర్టుపై పోలీస్ నిఘాను ఇంకా పటిష్టం చేసి..బియ్యం అక్రమ రవానా జరిగే ఏరియాల్లో అనుభవమున్న అధికారులను నియమించి..ఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.కాకినాడ పోర్టు భద్రతలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఊూను నియమిస్తారట. ఆయన ఆధ్వర్యంలోనే పోర్టు పరిసర ప్రాంతాల్లో నిఘాను పటిష్టం చేయనున్నారు. షిఫ్టుల వారిగా అధికారులు..అవసరమైతే సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోర్టును తమ అధీనంలోకి తీసుకుంటే రేషన్ బియ్యం మాఫియాను చావు దెబ్బ కొట్టొచ్చని భావిస్తున్నారు. అలా విదేశాలకు బియ్యం ఎగుమతికి అడ్డాగా ఉన్న కాకినాడ పోర్టునే పూర్తిగా తమ అధీనంలోకి తీసుకుంటే రైస్ మాఫియా ఆగడాలను అడ్డుకోవచ్చని ప్లాన్ చేస్తున్నారట.సీజ్ ది షిప్ అంటూ పవన్ చేసిన కామెంట్స్ నుంచి స్పెషల్ సెక్యూరిటీ టీమ్ ఏర్పాటు వరకు కాకినాడ పోర్టుపై అప్డేట్స్ వస్తూనే ఉన్నాయి. ఫైనల్‌గా గ్రామీణ స్థాయి నుంచే రేషన్ బియ్యం దందాకు చెక్ పెట్టడంతో పాటు..పోర్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలని కూటమి సర్కార్ డిసైడ్ అయిందట.

ద్విముఖ వ్యూహంతో రేషన్ రైస్ స్మగ్లింగ్‌కు ఎండ్ కార్డ్ వేయాలని ఫిక్స్ అయిందంటున్నారు.త్వరలోనే మరిన్ని చర్యలు ఉంటాయని.. తన, మన అని తేడా లేకుండా..రేషన్ బియ్యం మాఫియా విషయంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చాలా సీరియస్‌గా ఉన్నారని అంటున్నారు కూటమి నేతలు. వైసీపీ విమర్శలు తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప వాస్తవాలను మాత్రం ఒప్పుకోవడం లేదని రివర్స్ అటాక్ చేస్తున్నారు. చూడాలి మరి ఈ వ్యవహారం పొలిటికల్‌గా ఇంక ఎంత వరకు వెళ్తుందో.

## రాకాసి పులి మ్యాన్ ఈటర్ గా మారిందా?

**అదిలాబాద్ :** కంటికి కనిపించదు.. డ్రోన్లకు చిక్కదు.. కాని రక్తం మరిగిన పులి వెంటాడుతోంది. వేటాడుతోంది. అదును చూసి పంజా విసురుతోంది. బలి తీసుకుంటోంది. ఒకరి ప్రాణాలు మింగింది.. మరొకరు చావు బతుకుల మధ్య పోరాటం సాగిస్తున్నారు. రాకాసి పులి మ్యాన్ ఈటర్ గా మారిందా? రక్తం రుచి మరిగిన పులి.. మళ్లీ మళ్లీ పంజా విసురుతోంది. కొద్దిరోజుల క్రితం కుమ్రం బీం జిల్లాలోని దుబ్బగూడలో సురేష్‌పై దాడి చేసిన టైగర్.. రాత్రి ఇటిక్యాల్ పహాడ్‌లో లేగదూడపై పంజా విసిరింది.

కాబట్టి అది దుబ్బగూడ నుంచి ఇటిక్యాల్ పహాడ్ వైపు వెళ్లిందని స్పష్టమవుతోంది. దీంతో ఇటిక్యాల్ పహాడ్ గ్రామస్తులు భయంతో వణికిపోతున్నారు. ఎప్పుడు ఎటు వస్తుందో, ఎక్కడ మాటు వేసి పంజా విసురుతుందోనని బిక్కచచ్చిపోతున్నారు.ప్రస్తుతం దానాపూర్ సమీపంలో చక్కర్లు కొడుతోంది. లెటెస్ట్‌గా ఓ మేకల మందపై దాడి చేసింది పెద్దపులి. ఓ మేకను కరుచుకొని వెళుతుండగా మేకల కాపరి ఒక్కసారిగా అరవడంతో అక్కడే వదిలేసి పారిపోయింది. పెద్దపులి దాడిలో మేక గాయపడింది. రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని.. పులి కోసం గాలిస్తున్నారు.ఇటిక్యాల్ పహాడ్‌ను పులి స్థావరంగా మార్చుకుందా!? ఇప్పుడు అందరిలోను ఇదే అనుమానం వ్యక్తమవుతోంది. అక్కడి నుంచే అటుఇటు తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తోందని భావిస్తున్నారు. అటు, అటవీ సిబ్బంది మాత్రం ఇటిక్యాల్ పహాడ్ దాటితే పులి గండం తప్పినట్టేనని అంచనా వేస్తున్నారు. అవతలివైపు మహారాష్ట్ర ఉంది కాబట్టి.. మనకు సమస్య ఉండదని లెక్కలేస్తున్నారు.మరోవైపు ఏ నిమిషాన పులి పంజా విసురుతుందోనని స్థానిక ప్రజలు భయంతో వణికిపోతున్నారు. రైతులు పంట పోలాలకు వెళ్లొద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

పులి సంచరిస్తున్న గ్రామాల్లో మాస్కులు పెట్టుకోవాలని సూచిస్తున్నారు. మేడ వెనక భాగంలో మాస్కులు పెట్టుకోవాలని.. మాస్క్ ఉంటే పులి దాడి చేయదంటున్నారు.పులి దాడి నుంచి తప్పించుకోవాలంటే ఎలా? అనే అంశంపై స్థానికులకు కొన్ని సూచనలు చేస్తున్నారు అటవీ సిబ్బంది. కొన్నాళ్లు పొలాల్లోకి వెళ్లవద్దని రైతులకు చెప్తున్నారు. ప్రాణాలు కాపాడుకోవాలంటే పనులు మానుకోవాలని కూలీలకూ సూచిస్తున్నారు. మ్యాన్ ఈటర్‌గా మారిన పులిని వీలైనంత త్వరగా బంధించి, ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయితే పులి మహారాష్ట్ర వైపు వెళ్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటిక్యాల్ పహడ్ దాటితే పులి గండం తప్పినట్టేనని అధికారులు బావిస్తున్నారు.

# జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, నల్లజాతి సూరీడు, భారతరత్న నెల్సన్ మండేలా

**- నేడు ఆయన వర్ధంతి**

జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాలపాటు "రోబెన్" అనే ద్వీపంలో జైలు శిక్షను అనుభవించిన మండేలా, 20వ శతాబ్దపు అత్యంత సుప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారు. దీంతో ఆయన, జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు ఒక సంకేతంలాగా నిలిచారు. జీవిత వివరాలను చూస్తే... నెల్సన్ రోలిహ్లాహ్లా మండేలా, దక్షిణాఫ్రికా దేశ మాజీ అధ్యక్షుడు. కేప్ ప్రాంతంలోని ఉమటా జిల్లా, మవెజో అనే ఊర్లో 1918, జూలై 18వ తేదీన ఈయన జన్మించారు. దక్షిణాఫ్రికాకు పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడిగా ఈయన కీర్తి గడించారు. అధ్యక్షుడు కాకమునుపు ఇతను జాతి వివక్ష వ్యతిరేఖ ఉద్యమకారుడిగా, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు, దానికి సాయుధ విభాగం అయిన "ఉంకోంటో విసిజ్వే"కు అధ్యక్షుడిగా పనిజేశారు.ఫిబ్రవరి 11, 1990లో జైలునుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారు. తన పూర్వపు శత్రువులనుండి కూడా ప్రశంసలు అందుకొన్నారు. వందకు పైగా అవార్డులు, సత్కారాలతో వివిధ దేశాలు, సంస్థలు ఈయనను గౌరవించాయి. వాటిలో 1993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది. స్వదేశంలో మండేలాను "మదిబా" అని వారి తెగకు సంబంధించిన గౌరవసూచకంతో పిలుస్తుంటారు.జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింస, శత్రువును సంస్కారయుతంగా ఎదుర్కొనే పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని మండేలా చాలాసార్లు వెల్లడించారు. భారత దేశం కూడా మండేలాను "జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతి"తో సత్కరించింది.అలాగే... 1990లో భారత ప్రభుత్వం మండేలాకు మనదేశపు అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను ప్రకటించింది. మన దేశం నుంచి ఆయనకు ఎంతో గౌరవం లభించిందన్న దానికి నిదర్శనంగా అనేక విగ్రహాలు కూడా చాలాచోట్ల నెలకొల్పబడ్డాయి. కొన్ని కూడళ్ళకు, రోడ్లకు మండేలా పేరు పెట్టారు. ఢిల్లీలో కూడా ఆయన పేరుతో ఒక "నెల్సన్ మండేలా రోడ్" ఉంది.అదలా ఉంచితే... 1994లో మండేలా తన 77 సంవత్సరాల వయసులో అధ్యక్ష పదవిని చేబట్టి ఆ పదవిని అలంకరించిన వారిలో అతి పెద్ద వయస్కుడయ్యారు. రెండవసారి మరలా ఎన్నికల్లో పోటీ చేయరాదని నిశ్చయించుకున్న ఆయన, 1999లో పదవీ విరమణ చేశారు. జూలై 2001లో ఆయనకు ప్రోస్టేట్ క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, రేడియేషన్ వైద్యం చేశారు.తన పదవీ విరమణ తరువాత ఎయిడ్స్ వ్యాధి నివారణకు మండేలా విశేషంగా కృషి చేశారు. ఆ తరువాత జూన్ 2004లో తాను రాజకీయ జీవితం నుండి విరమించుకుని, అధికంగా కుటుంబంతో గడపాలని అనుకుంటున్నట్లు మండేలా ప్రకటించారు. అయితే ఆయన పూర్తిగా సమాజం నుంచి దూరం కాలేదుగానీ, 2003 తరువాత తన సాంఘిక కార్యక్రమాలను బాగా తగ్గించుకున్నారంతే..!కొంత కాలంగా తీవ్ర శ్వాసకోశ సంబంధ అస్వస్థతతో బాధపడుతూ 2013 డిసెంబర్ 5 న 20:50 (దక్షిణాఫ్రికా ప్రాంతీయ సమయం) కగంటలకు జోహెన్స్ బర్గ్ లో మరణించారు. వివిధ దేశాలనుండి సుమారుగా 90 మంది ప్రతినిధులు ఆయన అంత్యక్రియలకు హాజరు అయ్యారు.



# తెలంగాణ

## మాజీ మంత్రి హరీష్‌రావు కష్టాలు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ కీలక నేతలకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. లేటెస్ట్‌గా మాజీ మంత్రి హరీష్‌రావు కష్టాలు మొదలయ్యాయి. ఆయనపై పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని బాచుపల్లికి చెందిన చక్రదర్‌గౌడ్ అనే వ్యక్తి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేవలం వేధింపులు మాత్రమే కాకుండా తన ఫోన్ ట్యాపింగ్ చేశారని ఫిర్యాదులో ప్రస్తావించాడు. దీంతో హరీశ్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అనేక సమస్యలతో సతమతమవుతోంది. అధికారం పోయిన తర్వాత నేతలు పార్టీ నుంచి వెళ్లిపోవడం, కేడర్ కలిసి రాకపోవడంతో కష్టాలు రెట్టింపు అయ్యాయి. తాజాగా ఫోన్ ట్యాపింగ్ అంశం నేరుగా హరీష్‌రావు మెడకు చుట్టుకున్నట్లు అయ్యింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్విన కొద్దీ బీఆర్ఎస్ నేతల బాగోతాలు బయటపడుతున్నాయి. ఇదే కేసులో పలువురు అధికారులు అరెస్ట్ అయ్యారు. ఇప్పుడు హరీష్‌రావుపై కేసు నమోదు కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఇంకా చక్రధర్ గౌడ్ లాంటి బాధితులు ఎంత మంది ఉన్నారనేది తెలియాల్సివుంది.రాధాకిషన్‌రావు, హరీష్‌రావులపై అనేకసార్లు ఫిర్యాదు చేశారు చక్రధర్. గతంలో రైతులకు సంబంధించిన విషయంలో తాను చెక్ లు ఇచ్చానని, వారికి ఆదుకున్నానని గుర్తు చేశారాయన. ఆ సమయంలో తాను ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడమేకాకుండా కేసులు పెట్టి జైలుకి పంపిన విషయాన్ని గుర్తు చేశారు.ఫోన్ ట్యాపింగ్ చేసి నా కదలికలను ఎప్పటికప్పుడు రాధాకిషన్‌రావు గుర్తించి హరీష్‌రావుకు సమాచారం ఇచ్చేవారని అందులో పేర్కొన్నారు. హరీష్‌రావు వల్లే తాను సర్వం కోల్పోయాలని బయటపెట్టాడు. హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసి, పోలీసులకు ఫిర్యాదు చేసిన సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ.. నా ఫోన్ టాపింగ్ చేశారన్న ఫిర్యాదుతో హరీష్ రావుపై కేసు నమోదు అయ్యింది. సిద్దిపేటలో వార్ రూమ్ ఏర్పాటు చేసి రాధాకిషన్ రావు, భుజంగ రావు, ప్రణీత్ రావు నా ఫోన్ ట్యాప్ చేశారు. హరీష్ రావు నా ఫోన్ టాపింగ్ చేయించాడు. తనకు రాజకీయంగా అడ్డు వస్తున్నానని నాపై కక్ష పెంచుకున్నాడు. హరీష్ రావుకు నేను ఎప్పుడు భయపడడలేదు. హరీష్ రావును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలి. ఫోన్ ట్యాప్ విషయంపై 2023 నుంచి ఇప్పటిదాకా కొట్లాడుతున్న. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చూయించిన మెయిల్ నాకు వచ్చింది. ఫోన్ ట్యాప్ అయ్యింది అని డిజిపికి వినతిపత్రం ఇచ్చాను. న్యాయం జరగకపోవడంతో కోర్టుకు వెళ్లాను.నా ఇంట్లో 20 ఫోన్లు ట్యాప్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నా మీద రేప్ కేసు, ఉద్యోగాల మోసం కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేసారు. నన్ను రాధాకిషన్ రావు చంపుతా అని బెదిరించాడు. హరీష్ రావు చిన్నపిల్లగాడు కాదు. ఎన్నో కుటుంబాలను, వ్యాపారస్తులను వారి పాలనలో లొంగదీసుకున్నారు. నా మీద ఆరు కేసులు నమోదయ్యాయి. నా యాపిల్ ఫోన్ నుండి ఫోన్ ట్యాప్ అయినట్లు మెసేజ్ వచ్చింది. హరీష్ రావు సంవత్సరం పాటు నా ఫోన్ ట్యాపింగ్ చేశారు. నా భార్య, తల్లితో ఫోన్లో మాట్లాడింది అంతా రికార్డ్ చేశారు. నా డ్రైవర్‌తో మాట్లాడింది కూడా రికార్డ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమ అరెస్టులు జరిగాయి. మాజీ మంత్రి హరీష్ పీఏ హోంగార్డ్ జాబ్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ఆడియోను నేనే లీక్ చేశాను. ఫోన్ ట్యాప్ కేసులో నేను కోర్టుకెళ్లాను. నా లాంటి బాధితులు ఎంతో మంది ఉన్నారు, వాళ్లు ముందుకు రావాలి. ఫోన్ ట్యాప్ కేసులో బాధితులు చాలా కీలకం.

నన్ను ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీలోకి రమ్మన్నారు. నేను బీఎస్పీ నుంచి ఎన్నోకల్లో పోటీ చేసిన సమయంలో నా ఫోన్ ట్యాపింగ్ చేశారు. హరీష్ రావుతో నాకు ప్రాణహాని ఉందని డీజీపీకి విన్నవించుకున్నా పట్టించుకోలేదు. హరీష్ రావు సుద్దపూస కాదు. ఆయన చేసిన స్కాంలు అన్ని బయటపెడుతా. రాధాకిషన్ రావును కస్టడీలోకి తీసుకుంటే నిజాలు బయటకు వస్తాయి. బీఆర్ఎస్ వల్లే తెలంగాణ 3 తరాలు వెనక్కి పోయింది. కమిషన్ల కోసం హరీష్ రావు కమిట్మెంట్ ఇస్తాడు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే హరీష్ రావు ఓడిపోవడం ఖాయమన్నారు' కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్.ఈ అంశంలో చక్రధర్ నుంచి వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్‌రావు జైలులో ఉండగా, రేపో మాపో హరీష్‌రావు నోటీసులు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## నల్గోండ పార్టీ కారు ...ఖాళీయేనా...

**నల్గోండ :** ఆ ఉమ్మడి జిల్లాలో గత పదేళ్లు ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బాగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందా ? కారు పార్టీని వలసల టెన్షన్ భయపెడుతుందా ? ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని పన్నెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలంతా మారగా.. ఇప్పుడు మండల, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సైతం కాంగ్రెస్ లో చేరడంతో కారు ఖాళీ అయ్యిందా ? జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలన్నీ కాంగ్రెస్ ఖాతాలోకి చేరడంతో.. పార్టీని నడిపించే నేతలే కరువయ్యారా ? 12 నియోజకవర్గాలు ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లాలో కారు పార్టీ దాదాపు ఖాళీ అయినట్టే కనిపిస్తోందట. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ లో చేరిన నాయకులంతా తిరిగి హస్తం గూటికి చేరుకుంటున్నారు. వలసల పరంపర కొనసాగుతుండగా.. చేరికలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అగ్రనాయకులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయట. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో పలు సామాజిక వర్గాల ఓటర్లను ప్రభావితం చేయగలిగే ప్రజాప్రతినిధులు అంతా గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం గులాబీ బాస్ ని కలవరపెడుతుందట. ఓ పక్క గులాబీ దళం రోజురోజుకీ పడిపోతుంటే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లో బలపడుతుండడం.. బీఆర్ఎస్ శ్రేణులను అయోమయంలో పడేస్తోందట. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న రెండు లోకసభ స్థానాల్లో ప్రభావం చూపగల బలమైన నేత.. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సైతం బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక ఆయన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడం.. తెలంగాణ డెయిరీ చైర్మన్‌గా నియమించడం కూడా కాంగ్రెస్ పార్టీకి మరింత ప్లస్ గా మారిందట. దీంతో జిల్లాలో పార్టీని నడిపించే నేతలే లేరని మీమాంసలో ఉన్నారట. అంతే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట మినహా అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులతో పాటు బడా, చోటా లీడర్లు అందరూ గంపగుత్తగా కాంగ్రెస్ గూటికి చేరిపోవడం బీఆర్ఎస్ అధినేతకు తలనొప్పిగా మారిందట.ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న బీఆర్ఎస్ కు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే నాయకులే కరువయ్యారనే గుసగుసలు వినిపిస్తున్నాయట. మునుగోడు, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీల్లో? అవిశ్వాస తీర్మానాలతో బీఆర్ఎస్ పాలకవర్గాలను గద్దె దింపారు. ఆయా మండలాలు, గ్రామాల్లో బలమైన సామాజిక వర్గాల ముఖ్యనేతలు కాంగ్రెస్ లో చేరడంతో బీఆర్ఎస్ కు నడిపించే నేతలు కరువయ్యారట. పదేళ్ల బీఆర్ఎస్ పాలన సమయంలో అన్ని పార్టీల నాయకుల రాకతో కిటకిటలాడిన బీఆర్ఎస్ పార్టీకి.. ఇప్పుడు కనీసం స్థానిక నాయకులే లేకుండాపోయ్యారనే చర్చ జోరుగా జరుగుతుందట.ఒక వైపు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి గులాబీ బాస్ కోలుకోకముందే.. పార్టీలో వలసల పర్వం నడుస్తుండడం ఆందోళన కలిగిస్తుందట. అన్ని చక్కబెట్టాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితమవుతున్నారని విమర్శను మూటగట్టుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎక్కడ కనిపించక పోవడం ఆ వాదనలను మరింత బలపరుస్తున్నాయి. ఇక వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆరే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

అయితే వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ విఫలం అయ్యారని సొంత నేతలే ఎత్తిపొడుస్తున్నారట. గ్రామస్థాయి నుంచి జిల్లాల వరకు పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి ? స్థానిక నేతలకు బాధ్యతలు అప్పగిస్తే వారైనా కనీసం పార్టీ శ్రేణులను యాక్టివ్ చేస్తారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. లేకపోతే స్థానికసంస్థల ఎన్నికల మీద తీవ్ర ప్రభావం చూపి, పోటీ చేయాలంటేనే బీఆర్ఎస్ నేతలు భయపడే పరిస్థితి తలెత్తుతుందని గులాబీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏ నిర్ణయం తీసుకుంటుంది. పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన బీఆర్ఎస్ ని.. జిల్లాలో నడిపించే నాయకులు వస్తారా ? పార్టీ క్యాడర్ ను యాక్టివ్ చేసే బాధ్యతను ఎవరు తీసుకుంటారని జోరుగా చర్చ జరుగుతుందట.తెలంగాణలో రెండుసార్లు అధికారంలోకి వచ్చి, రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. గడ్డు కాలాన్ని అధిగమించేందుకు ఏం యాక్షన్ తీసుకుంటుంది. పార్టీ క్యాడర్ ని మళ్లీ యాక్టివ్ చేసే బాధ్యతలను ఎవరికి ఇస్తారు.. లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ కి పరాభవం తప్పదా అని టాక్ నడుస్తోంది.

### ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంకు

## ఆర్టీసీ డిపో మంజూరు

**- డిపో మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**ములుగు** ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంకు ఆర్టీసీ డిపో మంజూరు అయింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రాష్ట్రాల సెంటర్ గా ఉన్న ఏటూరు నాగారం కి ఆర్టీసీ బస్సు డిపో మంజూరు కావటం పట్ల సీతక్క హర్షం వ్యక్తం చేసారు.

ఏటూరు నాగారం నగరంలో బస్సు డిపో మంజూరు కావడంతో ఏజెన్సీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని సీతక్క అన్నారు.సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ కు మంత్రి సీతక్క, ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ధన్యవాదాలు తెలిపారు

## గోల్డెన్ టెంపుల్‌లో కాల్పులు

**- అమృత్ సర్**

**- పంజాబ్ గోల్డెన్ టెంపుల్లో కాల్పులు కలకలం రేపాయి.**



సిక్కు మతస్థులు స్వర్ణమందిరాన్ని పవిత్రంగా భావిస్తారు. ఆలయ ప్రాంగణలో పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్ బీర్ సింగ్ బాదల్ పై హత్యాయత్నం జరిగింది. ఆలయ కాపలాదారుడిగా సేవ చేస్తున్నస సుఖ్బీర్ సింగ్ బాదల్ పై కాల్పులకు దుండగుడు ప్రయత్నించాడు. కాల్పులను సుఖ్బీర్ సింగ్ బాదల్ అనుచరులు అడ్డుకున్నారు. దాంతో సుఖ్బీర్ సింగ్ బాదల్ సురక్షితంగా బయటపడ్డారు. చుట్టుపక్కల ఉన్న మిగతా అనుచరులు వచ్చి తుపాకీ లాక్కుని దుండగుడుని పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో నిందితుడిని నారైన్ సింగ్ చౌరాగా గుర్తించారు.

### బిజెపి బి ఆర్ ఎస్ నాయకుల

## ముందస్తు అరెస్టులు

**కమాన్ పూర్** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జరగబోయే ముఖ్యమంత్రి బహిరంగ సభ నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ మరియు బీజేపీ పార్టీల నాయకులను ముందస్తు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.

నాయకులు మాట్లాడుతూ మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీ మరియు పథకలు అమలు చేయాలి అని ప్రశ్నించితే అక్రమ అరెస్టు చేయడంమే మీ ప్రజాపాలన అని,మీరు ఎన్ని అరెస్టు చేసిన మేము మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీ మరియు 420 పథకలు అమలు అయ్యేవరకు అలాగే జిల్లా వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల గురించి ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న తాజా మాజీ సర్పంచులను అక్రమ గా అరెస్టు చేయడం ఏంటి అని రామగిరి మండల రైతు బంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్ ప్రశ్నించడం జరిగింది.......ఈ కార్యక్రమంలో సర్పంచులు పాశం ఓదెలు,మైదం కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు ముల్కుమురి శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు కొండవేన సుధాకర్, రామగిరి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బర్ల కుమార్ టిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీల నాయకులు మేడగోని రాజయ్య,బడికెల శ్రీనివాస్,గద్దల శంకర్,ఇజ్జగీరీ సంకేత్,తోట్ల రాజు,కోండు లక్ష్మన్ తదితరులు ఉన్నారు

## పాత మిద్దె కూలి ముగ్గురు మృతి

**అనంతపురం జిల్లా** కుందుర్పి మండలనీ రుద్రంపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. పాత మిద్దె కూలి ముగ్గురు మృతి చెందారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన గంగన్న, శ్రీదేవి, సంధ్య లు గుర్తించారు. పాత మిద్దె కావడంతో వర్షానికి కూలింది. మృతుల కుటుంబాలకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆర్థిక సాయం అందించారు.

## బెల్ట్ షాపు నిర్వాహకురాలు ఆత్మహత్య

**శ్రీసత్యసాయి** ధర్మవరం మండలం దర్శనమలలో మహిళ ఆత్మహత్య చేసుకుంది. బెల్ట్ షాపు నిర్వాహకురాలు అంకె కుమారి(32) ఆత్మహత్య చేసుకుంది. బెల్టు షాపు నిర్వహిస్తున్న సమాచారంతో మంగళవారం రాత్రి కుమారి ఇంట్లో సోదాలు జరిగాయి. కుమారి ఇంట్లో 8 మద్యం సీసాలను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం స్టేషన్ కు రావాలని కుమారికి ఎక్సైజ్ పోలీసులు చెప్పారు. కేసు పెడతారన్న భయంతో ఇంట్లో ఉరేసుకుని అంకె కుమారి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం

## మోదం.. ఖేదం...

**- ఏడాది రేవంత్ పరిపాలన**

**హైదరాబాద్ :** ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహావలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు?ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా.. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి సరికొత్త ఘనత సృష్టించారు. అంతేకాదు తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి రికార్డు సృష్టించారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటా కు 500 చొప్పున బోనస్ ఇస్తున్నారు. ఇక మూసి నదిని సుందరీకరించేందుకు అడుగులు పడుతున్నాయి. వచ్చే 50 సంవత్సరాల అవసరాలు తీర్చే విధంగా హైదరాబాదు నగరం అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి రేవంత్ ముందడుగు వేస్తున్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణబద్ధమై ఉన్నట్టు సీఎంవో కార్యాలయం ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.. 500 కు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తోంది. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే గృహాలకు ఉచితంగా కరెంట్ సప్లై చేస్తోంది. పంట పొలాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుంది.. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి 3000 వరకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. బాపూ ఘాట్ ప్రాంతంలో అతిపెద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగర వాసులకు గోదావరి నుంచి తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు కంటే మెరుగ్గా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనున్నారు.కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను పెంచింది రేవంత్ ప్రభుత్వం.. మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేస్తున్నది. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయిలోనే విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ధరణి పోర్టల్. ఎన్ఐసీ కి అప్పగించారు. మీడియాకు స్వేచ్ఛ కల్పించారు. మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపారు. పెట్టుబడులను కూడా భారీగా ఆకర్షిస్తున్నారు. ప్రాంతీయ బాహ్య వలయ రహదారి, రైలు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయడంతో తెలంగాణ దిశ మరింతగా మారనుంది. టైర్ -2 పట్టణాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు కానున్నాయి. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా తీర్చిదిద్దే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందించేందుకు ప్రణాళికలు పొందుతున్నాయి. ప్రతినెల ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు లభిస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం సచివాలయం ఎదురుగా ఏర్పాటు కానుంది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సానుకూల అంశాలు.లగచర్ల, హైడ్రా, మూసీ నది వెంబటి నిర్మాణాలను పడగొట్టడం, ప్రభుత్వ వసతి గృహాల్లో నాసిరకమైన ఆహారం విద్యార్థులకు పెట్టడం, రుణమాఫీ కొంతమందికి కాకపోవడం వంటివి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. రైతు భరోసా కూడా ప్రభుత్వం ఖాతాలలో జమ చేయకపోవడం ఒకింత ఇబ్బందిగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడం లబ్ధిదారుల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిబంధకాలుగా నిలిచాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితి కూడా వరుసగా విమర్శలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభుత్వాన్ని ఎండగడుతోంది. మొత్తంగా చూస్తే తొలి ఏడాది రేవంత్ రెడ్డికి కేక్ వాక్ కాకపోయినప్పటికీ.. మరి తీసిపారేదగ్గ పరిపాలన మాత్రం కాదని విశ్లేషకులు అంటున్నారు. తొలి ఏడాది రేవంత్ రెడ్డి 100కు 75 మార్కులు తెచ్చుకున్నారని చెబుతున్నారు.. పరిపాలనలో మరింత నూతన ఒరవడి కొనసాగిస్తే పెద్దగా ఇబ్బంది ఉండదని రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు.

## బద్వేల్ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం దిశగా అడుగులు

**- ప్రత్యేక వ్యూహరచనతో ముందుకు సాగుతున్న టిడిపి నేతలు**

**బద్వేలు :** బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి లు అహర్నిశలు కృషి చేస్తున్నారు.

అందులో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో ఎప్పటికప్పుడు ఆయా మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతూ పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి మండలంలో ను, గ్రామాల్లోను దీటుగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యా కమిటీ చైర్మన్ ల ఎంపికలో తమదైన శైలిలో వ్యూహ రచన గావించారు. రితీష్ రెడ్డి తన తాత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వింటూ పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. వైసిపి హయాంలో జరిగిన కబ్జాలను వెలికి తీసే దిశగా చర్యలు చేపడుతూ మరోవైపు తెలుగుదేశం పార్టీకి గౌరవం పెంచేదిశగా కార్యకర్తలు నడవాలంటూ హెచ్చరికలు జారీ చేస్తూనే వస్తున్నారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన తాను ముందు ఉంటానంటూ.. చేపడుతున్న చర్యల్లో భాగంగా ఏర్పడుతున్న పలు అపోహలను తుడిచిపెట్టే దిశగా రితీష్ రెడ్డి కార్యాచరణను చేపట్టారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గాను తల్లి విజయమ్మ తో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ గ్రామస్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా బూతు స్థాయిలో కూడా పార్టీ సభ్యత్వాన్ని పెంపొందించేలా బూత్ కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతున్నారు. జిల్లాస్థాయిలో సభ్యత్వ నమోదులో బద్వేలును కూడా ముందువరుసలో ఉండేలా చేస్తూ ..మరోపక్క నీటి సంఘాల చైర్మన్ల ల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరుపుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కళకళలాడుతున్నదని పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు.

కూటమి నాయకులను సైతం కలుపుకొని ముందుకు సాగుతున్న రితీష్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో.. తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ విజయాన్ని సొంతం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ఇప్పటినుంచే కొనసాగిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించొద్దు:

**బద్వేలు** ఏ పి జి బి లో మరో మూడు బ్యాంకుల విలీనమైన తర్వాత రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని 'సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ' కన్వీనర్ కె.నాగేంద్రబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు.బద్వేలు సిఐటియు పట్టణ కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... సాంప్రదాయం ప్రకారం చూసినా, ఆర్థిక శాఖ మార్గదర్శకలో తొలి ప్రాధాన్యత ప్రకారం చూసినా ఏ పి జి బి రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడమే సముచితమని అన్నారు.

వ్యాపారం, టెక్నాలజీ, ఆర్బీఐ అనుమతించిన చెస్ట్ సౌకర్యం, సొంతభవనాలు, ప్రజాభవనాలు విలీనం అవుతున్న సప్తగిరి, చైతన్య గోదావరి, ఏపీ వికాస్ గ్రామీణ బ్యాంకుల కంటే మిన్నగా కడపలోని ఏ పి జి బి కే ఉన్నాయని అన్నారు. నూతన రాష్ట్రస్థాయి ఏ పి జి బి పాలసీ, రుణ పరపతి విధానం, చిన్నపరిశ్రమలకు అందించే తోడ్పాటు, వృత్తిదారులకు, వ్యాపార వర్గాలకు అందించే తోడ్పాటు ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని రాయలసీమ లాంటి వెనకబడిన ప్రాంతాల్లో ఏ పి జి బి ప్రధాన కార్యాలయం ఉంటేనే ఆ ఒరవడి కొనసాగుతుందని అన్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులని కూడా గమనంలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం విలీనం తర్వాత ఏర్పడబోయే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని, అమరావతికి తరలించవద్దని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యం.చిన్ని, పట్టణ అధ్యక్ష -కార్యదర్శులు యస్.యం.షరీఫ్,యస్.కె.ఆదిల్, సిఐటియు పట్టణ కో-కన్వీనర్ పి.సి.కొండయ్య, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ నాయకురాళ్లు జి. అనంతమ్మ,యు.బాలమ్మ,యస్. కైరున్ బీ,పి.మోక్షమ్మ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు యస్.రాయప్ప,యం. నరసింహులు, చేతివృత్తుదారుల సంఘం పట్టణ నాయకులు సి.సుబ్బారాయుడు,జి. సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు

# మిల్లర్ల మెడపై డిపాజిట్ భారం

## -ఒకరు తప్పు చేస్తే అందరూ చేసినట్లేనా ? - మిల్లులు నడపడం కష్టంగా మారిందని ఆవేదన.

**వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం మిల్లర్ల మెడపై డిపాజిట్ భారాన్ని మోపిందని జిల్లాలోని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరో కొందరు మిల్లు యజమానులు చేసిన తప్పుకు అందరు బాధ్యత వహించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన చెందుతున్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలలో సుమారు 160 రైస్ మిల్లులు ఉన్నాయి. వీరిలో కొందరు రైస్ మిల్లు నడపడం కష్టంగా మారిందని గత రెండు మూడు సంవత్సరాలుగా ఖరీఫ్ రబి సీజన్లో వరి ధాన్యాన్ని తీసుకోవడం లేదు. ఈ రెండు జిల్లాలలో ఉన్న మిల్లర్లు తప్పనిసరిగా ఖరీఫ్ పరిధాన్యాన్ని తీసుకొని ప్రభుత్వానికి సహకరించాలన్న రీతిలో జిల్లా అధికారులు ఒత్తిడి తీసుకువచ్చారు. దాంతో చేసేది ఏమీ లేక అధికారుల ఒత్తిడి మేరకు జిల్లాల్లో ఉండబడిన కొందరు రైస్ మిల్లర్లు ముందుకు వచ్చి ప్రభుత్వ ఇచ్చిన టార్గెట్ మేరకు పరిధాన్యాలు సేకరించి బియ్యాన్ని ఎఫ్సీఐకి అందించే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు .ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది రైస్ మిల్లర్ల యజమానులు ముందస్తుగా బ్యాంకులలో డిపాజిట్ చేయాలని తీసుకోవచ్చారు. అలాంటి మిల్లులకు పరిధాన్యాన్ని దిగుమతి చేసే ఏర్పాటు చేసినట్లు అధికారులు మిల్లర్లు తెలిపారు. దీని కారణంగా మిల్లులను నిర్వహణ కష్టంగా మారిందని మిల్లర్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల మానసికంగా ఆర్థికంగా భారం పడి నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అనుమకొండ జిల్లాలో 60 రైస్ మిల్లులు ఉండగా 37 మంది రైస్ మిల్లు యజమానులు బ్యాంకులలో నగదు డిపాజిట్ చేసినట్లు అధికారులు తెలిపారు. హనుమకొండ జిల్లాలో పరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతుంది. జిల్లాలోని 15 మండలాలలో ఐకెపి కేంద్రాల ద్వారా జిల్లా అధికారులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రోజువారిగా ధాన్యం సేకరణకు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వరంగల్ జిల్లాలో 11 మండలాలు ఉండగా ఆ జిల్లాలో వరి ధాన్యం సేకరణ ప్రారంభం కాలేదు. ఎక్కువగా నర్సంపేట డివిజన్లో రైతులు వరి పంటను పండిస్తారు. ఆ డివిజన్లో వరి కోతల సీజన్ ప్రారంభం కాకపోవడంతో వరి ధాన్యం సేకరణ వేగం అందుకోలేకపోయింది. అయినప్పటికీ హనుమకొండ జిల్లాలో రైతులు ఐకెపి కేంద్రాల వద్ద పైగాపులు కాయవలసిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితాలు ఉండటం లేదని రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.

### డిపాజిట్‌తో మిల్లర్లపై భారం.

గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైస్ మిల్లర్లపై డిపాజిట్ భారాన్ని మోపిందని మిల్లర్లు అనుకుంటున్నారు. హనుమకొండ జిల్లాలో 60 రైస్ మిల్లులు ఉండగా 37 రైస్ మిల్లర్ల యజమానులు అధికారుల ఒత్తిడి కారణంగా బ్యాంకులలో లక్షల రూపాయలను డిపాజిట్ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. డిపాజిట్ చేయనట్లయితే వరి ధాన్యాన్ని మిల్లులకు పంపేది లేదని అధికారులు తమపై తీవ్రమైన ఒత్తిడిని తీసుకువచ్చారని అంటున్నారు. డిపాజిట్ ఏర్పాటుతోపాటు మిల్లుల నిర్వహణ గతంతో పోల్చుకుంటే భారంగా మారిందని, ఈ స్థితిలో ప్రభుత్వం మిల్లర్లను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ మేరకు బియ్యం దిగుమతి కావడం లేదని దాంతో మిల్లర్లపై కూలి కూలిన విధంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి క్వింటాల్ వరి ధాన్యానికి 67 కిలోల బియ్యం రావడం కష్టంగా మారిందన్నారు.

### ఒకరు తప్పు చేస్తే అందరు చేసినట్లేనా ?

గతంలో రైస్ మిల్లర్లు యజమానులు కొందరు ప్రభుత్వానికి డిఎన్యు అందివ్వకుండా చేసిన తప్పుకు జిల్లాలోని అందరు రైస్ మిల్లర్లు బాధ్యులు కావలసిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఎవరో ఒకరు చేసిన తప్పుకు తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని అధికారులు అందరి మిల్లు యజమానులపై భారం మోపటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలోని సివిల్ సప్లై అధికారులు ఎఫ్సీఐ అధికారులు సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు మిల్లర్లకు పంపిస్తున్న వరి ధాన్యాన్ని పంపిస్తున్న విధంగానే బియ్యాన్ని ఎగుమతి చేసుకోవాలని కోరుతున్నారు. దాన్యంలో వచ్చిన చిన్న చిన్న సమస్యల కారణంగా మొత్తం బియ్యాన్ని ఎగుమతి చేసుకోకపోవడం వల్ల మిల్లర్లపై కోలుకోలేని భారం పడుతుందని తెలిపారు. దీని కారణంగా లక్షలాది రూపాయల భారం మిల్లర్లపై పడుతుందన్నారు పడుతుందన్నారు.

### మిల్లుల నిర్వహణ కష్టంగా మారిందని ఆవేదన.

తెలంగాణలో రైస్ మిల్లుల నిర్వహణ కష్టంగా మారిందని అనకొండ జిల్లాలోని మిల్లర్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం మిల్లర్లపై డిపాజిట్ భారాన్ని మోపి మానసికంగా ఆర్థికంగా ఇబ్బందుల గురిచేస్తుందని వారు ఆపోతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం పిల్లర్ యజమానుల కష్టాలను పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. మిల్లుల నిర్వహణ ఈ స్థితిలో గతంలో ఎన్నడు లేని విధంగా తయారైందని అంటున్నారు. మిల్లర్లకు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సక్రమంగా అందించినట్లయితే భారం తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని మిల్లర్లు తెలిపారు.

# సీజ్ ది షిప్...

## - రగులుతున్న రాజకీయం

**కాకినాడ :** డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మొన్న కాకినాడ పోర్టులో హల్‌చల్ చేసి.. షిప్పుల్లో జరిపిన తనిఖీలపై రాజకీయ రగడ చల్లారనే లేదు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అనేది ఎప్పట్నుంచో జరుగుతున్న సిండికేట్ వ్యవహారమని, ఇందులో లోకల్ టు గ్లోబల్ అనేకమంది చేతివాటం ఉందని ఆరోపణలొస్తున్నాయి. ఇదంతా మంత్రికి తెలిసే జరుగుతుందంటూ బాంబ్ పేల్చింది వైసీపీ. పవన్ టూర్‌పై కొత్తకొత్త సందేహాల్ని వ్యక్తం చేస్తోంది వైసీపీ. స్టెల్లా షిప్‌ను జల్లెడపట్టారు సరే.. కెన్‌స్టార్ షిప్పును ఎందుకు వదిలిపెట్టారు అనే లాజిక్‌తో ముందుకొచ్చారు మాజీ మంత్రి పేర్ని నాని. కెన్‌స్టార్ షిప్‌లో 42వేల టన్నుల బియ్యం ఉందంటూ బాంబ్ పేల్చారు. ఆర్థిక శాఖమంత్రి వియ్యంకుడి షిప్పు కనుకనే దాన్ని ఉపేక్షించారంటూ మండిపడ్డారు. ఆ షిప్‌ను పవన్ ఎందుకు విజిట్ చేయలేదంటూ ఫైర్ అయ్యారు.ఏపీ కాంగ్రెస్ కూడా ఈ ఇష్యూపై కస్సుమంటోంది. రేషన్ బియ్యం తరలింపు వెనుక పెద్దసైజు మాఫియా ఉందని ఆరోపిస్తోంది. ఇదొక జాతీయస్థాయి కుంభకోణమంటున్నారు షర్మిల. అవినీతి అధికారుల ప్రమేయం ఉందని, ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ నిర్వీర్యమైపోయిందన్నారు. మొత్తం వ్యవహారంపై అవసరమైతే సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారామె.రేషన్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు తరలిస్తున్న మాట నిజం.. దాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమైన మాట కూడా నిజం అంటోంది టీడీపీ. అందుకే పవన్‌కల్యాణ్ రంగంలోకి దిగి.

ప్రక్షాళనకు ప్రయత్నిస్తున్నారంటూ చెప్తోంది..రైస్ రాజకీయం ఇలా రచ్చ లేపుతుండగా? సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. దాదాపు రెండు గంటల పాటు వీరి మధ్య మంతనాలు జరిగాయి. పాలనాపరమైన అనేక అంశాలతో పాటు రాజకీయ అంశాలపై కూడా సుదీర్ఘ చర్చ సాగినట్టు తెలుస్తోంది. కాకినాడ పోర్ట్ ఎపిసోడ్, బియ్యం అక్రమ రవాణా కూడా ప్రస్తావనకొచ్చిందని, కాకినాడ పోర్ట్ స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని, బియ్యం అక్రమ రవాణాపై పూర్తి స్థాయి విచారణ జరపాలని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని కోరినట్టు సమాచారం. ఇటు పోర్టుల నుంచి చౌక బియ్యం అక్రమ తరలింపును అరికట్టడంపై ఏపీ సచివాలయంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు కూడా సమీక్షించారు. మరి చూడాలి ఈ ఇష్యూ ఇంకెంత దూరం వెళ్తుందో?!

# సరికొత్త రూపంలో తెలంగాణ తల్లి

**హైదరాబాద్ :** తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం?ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న మంత్రి వివరాలు వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు.ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది...డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.

# వచ్చేసిన నాగాస్త్ర

**బెంగళూరు:** భారత సైన్యానికి అత్యాధునిక డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఆత్మాహుతి డ్రోన్లుగా పిలిచే నాగాస్త్ర 1 తో ఇప్పుడు భారత సైనికులకు మరికొంత ఆయుధ బలం వచ్చి చేరినట్టయింది. రాత్రి వేళ కూడా టార్గెట్‌ని చేధించడం వీటి స్పెషాలిటి. స్వదేశీ పరిజ్ఞానంతో నాగపూర్‌కు చెందిన సోలార్ ఇండస్ట్రీస్ వీటిని తయారు చేసి, భారత సైన్యానికి అందించింది. జీపీఎస్ ఆధారంగా కూడా నాగాస్త్ర 1 డ్రోన్లు పనిచేస్తాయి.చైనా సరిహద్దుకు సమీపంలోని లడఖ్‌లోని నుబ్రా వ్యాలీలో ఈ నాగాస్త్రం పరీక్షలు జరిగాయి. అంటే భవిష్యత్తులో సర్జికల్ స్ట్రైక్స్ కోసం యుద్ధ విమానాల అవసరం లేదన్నమాట. ఈ డ్రోన్ల ద్వారా శత్రువుల స్థావరాల్లోకి రహస్యంగా ప్రవేశించి దాడులు చేయవచ్చు.

నాగాస్త్ర 1 డ్రోన్లు శత్రువుల భూభాగంలోకి వెళ్లి విధ్వంసం కలిగిస్తాయి. అత్యవసర సేకరణ అధికారాల కింద సోలార్ ఇండస్ట్రీస్ ఎకనామిక్స్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్‌కి గతంలోనే వీటి తయారీకి ఆర్డర్ ఇచ్చింది భారత సైన్యం. ఈ డ్రోన్లను సైనిక భాషలో మందుగుండు సామగ్రి అంటారు. వీటిని భూమి నుంచి సులభంగా ప్రయోగించవచ్చు. 1.5 కిలోల పేలుడు వార్ హెడ్‌లను మోసుకెళ్లడంలోనూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్లు, శత్రవుల శిక్షణా శిబిరాలను ఈ డ్రోన్లతో దాడులు జరపవచ్చు. ఈ డ్రోన్ల బరువు తొమ్మిది కిలోలు ఉంటుంది. ఇది ఒకేసారి 60 నిమిషాల పాటు ఎగరగలదు. కార్యాచరణ పరిధి రెండు భాగాలుగా విభజించబడింది. వీడియో లింక్ పరిధి 15 కిలోమీటర్లు.4500 మీటర్ల ఎత్తులో ఎగిరే ఈ డ్రోన్ శత్రు ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలు, ఆయుధ డిపోలు లేదా సైనిక బృందాలపై నేరుగా దాడి చేయగలదు. రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా కింద సైన్యం 480 నాగాస్త్ర 1 డ్రోన్‌లను ఆర్డర్ చేసింది. ఈ డీల్ విలువ 300 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మొదటిసారిగా ఇలాంటి డ్రోన్లను నాగపూర్‌కు చెందిన ఇఇఒ కంపెనీ విదేశాల నుంచి కొనుగోలు చేసింది.వాటిని సైన్యానికి కావాల్సిన విధంగా రూపొందించింది. నాగాస్త్ర 1 డ్రోన్లతో భారత సైన్యం చేతికి మరో అత్యాధునిక అస్త్రం వచ్చి చేరినట్టయింది. ఇక శత్రువులను టార్గెట్ చేసి, విధ్వంసం చేయడం సులభతరం కానుందని భారత సైన్యంలోని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ఉఖూ లక్ష్య పరిధి 60 కి.మీ. ఈ ఆయుధం ఇజ్రాయెల్, పోలాండ్ నుంచి దిగుమతి చేసుకున్న వాయు ఆయుధాల కంటే 40 శాతం చౌకగా లభిస్తుంది. రెండు సంవత్సరాల క్రితం సోలార్ ఇండస్ట్రీస్ జి మోషన్ అటానమస్ సిస్టమ్స్‌లో 45% ఈక్విటీ వాటాను తీసుకుంది. దీంతో మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ) తయారు చేసేందుకు సోలార్ కంపెనీకి అవకాశం లభించింది.

# మరింతగా కిన్నెరసాని అందాలు

**ఖమ్మం :** కిన్నెరసాని.. తెలంగాణలో అద్భుత పర్యాటక కేంద్రం. కిన్నెరసాని ప్రకృతి అందాలను మాటల్లో వర్ణించలేం.. అక్షరాల్లో రాయలేం. ఇక్కడికెళ్లే అహ్లాదం, ఆనందం లభిస్తాయని పర్యాటకులు చెబుతారు. అలాంటి టూరిజం స్పాట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది.పర్యాటకులను అమితంగా ఆకట్టుకునే ప్రదేశం కిన్నెరసాని. ఇక్కడికి వచ్చే టూరిస్టులను మరింత ఆకర్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ పర్యాటకులతో మాట్లాడి.. అభిప్రాయాలు సేకరించారు. అధికారులతో సమీక్షించి కార్యాచరణ ప్రారంభించారు. ప్రకృతి అందాలకు మరిన్ని సొబగులు జోడిస్తున్నారు.కిన్నెరసాని ద్వీపంలో కాటేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

ఇటీవలే హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ సంస్థ బృందం దీనిపై పరిశీలన జరిపింది. వెదురుతో కాటేజీ నిర్మించడానికి అవకాశం ఉన్నట్లు తేల్చింది. వీటిని నిర్మిస్తే పర్యాటకుల చిరకాల కోరిక నెరవేరినట్లే. ఆనంద ద్వీపం దగ్గరకు వెళ్లాలని పర్యాటకులు ఉత్సాహపడతారు. కాటేజీలు నిర్మిస్తే అక్కడి అందాలను వీక్షించడానికి మార్గం సుగమం అవుతుంది.కిన్నెరసాని పర్యాటక కేంద్రం ప్రధాన ద్వారానికి కొత్త కళ తెచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టోల్‌గేట్ సమీపంలో వెదురుతో రెండు వంతెనలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది కూడా త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. కిన్నెరసాని సమీపంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా కళా వేదిక నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు.

వెదురు కళాకృతులతో వేదిక ప్రాంతాన్ని తీర్చిదిద్దనున్నారు.కిన్నెరసాని పర్యాటక కేంద్రంలోని షెడ్‌ను క్యాంటీన్‌గా మార్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీని నిర్వహణ బాధ్యతలను మహిళలకు అప్పగించాలని భావిస్తున్నారు.

ఇక్కడా వెదురుతో తయారు చేసిన బల్లలకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. కిన్నెరసాని కాలువకు రెండుపక్కలా రెయిలింగ్ ఏర్పాటు చేయనున్నారు. పర్యాటకులు కూర్చునేందుకు వీలుగా బల్లలను వేయనున్నారు. ఇక్కడ నీటి ప్రవాహంపై విహరించేందుకు నాటు పుట్టీలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు.ఈ పనులు జరిగితే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. తద్వారా టూరిస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కిన్నెరసానిపై ఫోకస్ పెట్టారు. ఇక్కడ పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన నిధులు, అనుమతులు తొందరగా మంజూరు అయ్యేలా తొరవ చూపిస్తున్నారు

# కేరళ, కర్ణాటకలు అతలాకుతలం

**చెన్నై :** మూడు రోజులపాటు తమిళనాడు, పుదుచ్చేరిని వణికించిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. దీని ప్రభావంతో రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.ఫెంగల్ తుఫాను ప్రభావం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో తుఫాన్ ప్రబావంతో మూడు రోజులు అతిభారీ వర్షాలు కురిశాయి. దీంతో రెండు రాష్ట్రాలు చిగురుటాకులా వణికాయి. ప్రాణ నష్టం జరుగకపోయినా తీవ్ర ఆస్తినష్టం జరిగింది. తాజాగా పశ్చిమ?మధ్య వైపు కదిలిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. తెలంగాణలోనూ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ బలహీనపడుతుందని ఐఎండీ తెలిపినా, వర్షాలు మాత్రం ఆగడం లేదు.

తాజాగా కేరళకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్‌లో గడిచిన 24 గంటల్లో 20 సెం.మీల కన్నా ఎక్కువ వర్షపాతం నమోదైంది. మొదట కొట్టాయం, పతనంతిట్టలను ఆరెంజ్ అలర్ట్‌లో ఉంచింది, అయితే వాతావరణ పరిస్థితులు మరింత దిగజారడంతో ఇది ఎరుపు రంగుకు అప్‌గ్రేడ్ చేయబడింది.వాతావరణ హెచ్చరికల దృష్ట్యా, పతనంతిట్ట, కొట్టాయం మరియు వాయనాడ్‌లోని జిల్లా యంత్రాంగం డిసెంబర్ 2, సోమవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఇందులో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు కూడా ఉన్నాయి. కేరళ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నివాసితులు, ముఖ్యంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, డ్యామ్‌ల సమీపంలో నివసించే ప్రజలు ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడం, మేఘాల కారణంగా చీకటి నేపథ్యంలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.నవంబర్ 30న తమిళనాడు, పుచదుచ్చేరి తీరాలను తాకిన ఫెంగల్ తుఫాను డిసెంబర్ వరకు ఈ ప్రాంతాన్ని ప్రభావితం చేసింది. డిసెంబర్ 1 సాయంత్రం నాటికి వ్యవస్థ బలహీనపడి అల్పపీడనంగా మారిందని ఐఎండీ నివేదించింది. ఇది తమిళనాడులోని విల్లుపురంకు వాయువ్యంగా 40 కి.మీ మరియు పుదుచ్చేరికి పశ్చిమ?వాయువ్యంగా 70 కి.మీ దూరంలో ఉంది. అల్పపీడనం గంటకు 7 కి.మీ వేగంతో పశ్చిమ?వాయువ్య దిశగా కదులుతోంది మరియు డిసెంబర్ 2 రాత్రికి ఉత్తర అంతర్గత తమిళనాడులో అల్పపీడన ప్రాంతంగా మరింత బలహీనపడుతుందని భావిస్తున్నారు. ఉత్తర కేరళ?కర్ణాటక తీరాలకు ఆనుకుని ఆగ్నేయ, తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఈ వ్యవస్థ కారైకాల్ వద్ద డాప్లర్ వెదర్ రాడార్ ద్వారా నిరంతర పర్యవేక్షణలో ఉంటుంది.రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. తుఫాను దక్షిణ భారతదేశం అంతటా కదులుతున్నందున, బెంగళూరుతో సహా ప్రాంతంపై ప్రభావం చూపుతుందని ఐఎండీ అంచనా వేసింది.

# సొంత కార్లు అద్దెకు ఇస్తున్నారా!

**హైదరాబాద్ :** అధిక రాబడి ఆశతో కొత్త కార్లు, ఖరీదైన వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులకు అద్దెకు ఇస్తే కోరి కష్టాలను కొని తెచ్చుకున్నట్టే అవుతుంది. ఈఎంఐలపై వాహనాలను కొనుగోలు చేసి వాటిని రెంటల్ ఏజెన్సీలు, లాంగ్ డ్రైవ్‌లకు అద్దెకు ఇస్తే ఏమి జరుగుతుందో తెలుసుకోండి..అదనపు ఆదాయం కోసం ఇంటి వద్ద ఖాళీగా ఉన్న ఖరీదైన కార్లను కిరాయికి ఇచ్చే ధోరణి ఇటీవల కాలంలో పెరుగుతోంది. ఇలా చేయడం వల్ల ఆదాయం రావడంతో పాటు ఏదో ఒక సమయంలో లాభం గూబల్లోకి రావడం కూడా ఖాయం?ఖరీదైన కార్లను అద్దెకు తీసుకుని వాటిని విక్రయించడం, ఇతర ప్రాంతాల్లో అద్దెకు తిప్పడం వంటి మోసాలు ఇటీవల కాలంలో ఎక్కువైంది. సిద్ధిపేటకు చెందిన ఓ యువకుడు ఇలాగే అద్దెకు ఇచ్చి వాటిని విడిపించుకోలేక కడపలో చావు దెబ్బలు తిన్నాడు. వైసీపీ ఎంపీ అనుచరులమంటూ నిందితుల ముఠా కార్ల యజమానిని కిడ్నాప్ చేసి చిత్ర హింసలకు గురి చేసింది. చివరకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కర్ణాటకలో తిరుగుతున్న కార్లను విడిపించి బాధితుడికి అప్పగించాల్సి వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ముఠాలు పదుల సంఖ్యలో ఉన్నాయి,.సొంత కార్లకు అద్దె ఆశ చూపి టోకరా వేస్తున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయి. హైదరాబాద్‌లో ఓ మహిళ రెండున్నర కోట్ల విలువ చేసే 21 కార్లను మాయం చేసింది. గచ్చిబౌలి టెలికాంనగర్‌లో నివాసంఉండే జూపూడి ఉష డబ్బు కోసం రెంటల్ కార్ ఏజెన్సీ నాటకం ఆడింది.షేక్‌పేట నాలాకు చెందిన డ్రైవర్ తుడుముల మల్లేష్‌తో కలిసి నగరంలో పలువురి వద్ద కార్లను అద్దెకు తీసుకున్నారు. వాటిని కర్ణాటక రాష్ట్రానికి చెందిన సాగర్ పాటిల్, అనిల్ కుమార్‌లకు రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షలు తీసుకుని విక్రయించే వారు. యజమానులు కార్ల గురించి అడిగితే ఉష, మల్లేష్ మాయమాటలు చెప్పేవారు. వారిచేతిలో మోస పోయామని గ్రహించిన కార్ల యజ మానులు నవంబర్ 10న రాయదుర్గం పోలీసు లను ఆశ్రయించారు.నిందితులకు ఓనర్లకు అద్దె చెల్లిస్తామని అగ్రిమెంట్ చేసుకుని వేరే వారికి కార్లను ఇచ్చేస్తున్నారు. సెల్ఫ్ డ్రైవ్ కు కార్లను ఇస్తే నెలనెలా అద్దె చెల్లిస్తామంటూ తీసుకుని వాటిని లీజుకు ఇచ్చేస్తున్నారు. అసలు యజమానులకు మొదట్లో కొంత చెల్లించినా తర్వాత పత్తా లేకుండా పోయేవారు. క్రమంగా అసలు ఓనర్లకు అద్దె చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నారు.ఈ కేసులో జూపూడి ఉష, తుడుముల మల్లేష్, సాగర్ పాటిల్, అనిల్ జమానేలను రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు కర్ణాటక ప్రాంతంలో అద్దెకు ఇచ్చి అక్కడ తిప్పుతూ వారి నుండి నెలనెలా అద్దె వసూళ్లు చేస్తున్నారు. కార్ల అసలు ఓనర్లకు తమ కారు ఎక్కడ ఉందనే విషయం తెలియదు. నిందితుల వద్ద నుండి కార్లను స్వాధీనం చేసుకున్నారు ఈ కార్లలో మహీంద్రా థార్, మారుతీ సుజుకి ఎర్టిగా, టయోటా ఇన్నోవా, స్విఫ్ట్, హ్యుందాయ్ గ్రాండ్ ఇతర వాహనాలు ఉన్నాయి.

**రెంటల్స్‌తో నష్టాలెన్నో?** రెంటల్ కార్లలో అద్దెకు ఇచ్చే కార్లలో వాహనం ప్రయాణించే దూరంపై నియంత్రణ లేకపోవడంతో అవి త్వరగా పాడైపోతాయి. సాధారణంగా రోజుకు రూ.1500 నుంచి రూ.2వేల అద్దెకు కార్లు ఇస్తున్నారు. ఈ క్రమంలో రోజుకు రూ.300 నుంచి 400 కిలోమీటర్లకు మించి దూరం ప్రయాణిస్తే కార్ల జీవిత కాలం తగ్గిపోతుంది.

లాంగ్ డ్రైవ్ కార్లలో ఒక్కోసారి సగటున రోజుకు వెయ్యి కిలోమీటర్ల దూరం ప్రయాణించే వారు కూడా ఉంటారు. ఒకటి రెండు రోజుల్లో వేల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే ఇంజన్ సామర్థ్యం తగ్గిపోవడంతో దాని జీవిత కాలం, వారంటీలు త్వరగా పూర్తవుతాయి. రెంటల్ కార్లుగా వినియోగించేందుకు అద్దెకు తీసుకునే వారు వాహనాలు మరమ్మతులకు గురైతే బాగు చేయించేందుకు నిరాకరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా ఉంటున్నాయి. వారు చెల్లించే అద్దెతో పోలిస్తే వాహనం రిపేర్లకు అయ్యే ఖర్చు భారీగా ఉంటోంది. చాలా సందర్భాల్లో లాంగ్ డ్రైవ్ అద్దెలకు ఇస్తున్న వాహనాలు కొనుగోలు చేసిన ఏడాదిలోపే గ్యారేజీకి వెళుతున్నాయి. కార్లను అద్దెకు ఇచ్చేటపుడు వాటిని లీజుకు తీసుకున్న వారు ఎలాంటి ఆంక్షలు విధించడం లేదు. ఇలా అద్దెలకు తీసుకున్న కార్లలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఉదంతాలు కూడా ఉన్నాయి. పోలీస్ కేసుల్లో చిక్కుకున్న వాహనాలను అయా సంస్థలు పట్టించుకోవడం లేదు. కొత్త వాహనాలను అద్దెకు ఇవ్వాలనుకుంటే సొంత డ్రైవర్లతో అద్దెకు తిప్పడం తప్ప థర్డ్ పార్టీ అప్లికేషన్లు, ఏజెన్సీలకు అప్పగిస్తే ఆ తర్వాత వాటి మీద ఆశలు వదులుకోవాల్సిందేనని గుర్తుంచుకోవాలి.

# 11 నుంచి సదర్ క్యాంపులు

**హైదరాబాద్ :** దివ్యాంగులకు పింఛన్ రావాలంటే సదరం సర్టిఫికెట్ తప్పనిసరి. దీంతో ప్రభుత్వం తరుచూ ఈ క్యాంపులు నిర్వహిస్తోంది. అర్హులైన వారికి ధ్రువపత్రాలు జారీ చేస్తోంది. అయితే.. కొందరు దళారులు సదరం సర్టిఫికెట్ల పేరుతో మోసాలు చేస్తున్నారు. వారిని నమ్మొద్దని అధికారులు సూచిస్తున్నారు.దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రాల మంజూరు కోసం.. ఈనెల 11 నుంచి సదరం శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు వరంగల్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కౌసల్యాదేవి ప్రకటన విడుదల చేశారు. 11న మానసిక వికలాంగులకు, 13న మూగ, చెవిటి విభాగానికి చెందిన వారికి సదరం క్యాంపు నిర్వహించనున్నారు.ఆర్థో విభాగానికి చెందిన వారికి 18, 19, 20 తేదీల్లో ఎంజీఎం ఆసుపత్రిలో సదరం క్యాంపులు జరుగుతాయి. కంటి పరీక్షల కోసం వరంగల్ ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో క్యాంపు నిర్వహించనున్నారు. దీన్ని 16, 17 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ శిబిరాలకు హాజరు కావాలనుకునే వారు ముందుగా మీసేవలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.సదరం శిబిరాలకు వచ్చేవారు తమ ఎక్స్‌రే రిపోర్టులు, వైద్య ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలని.. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కౌసల్యాదేవి సూచించారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని స్పష్టం చేశారు. ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పేర్ల సంజయ్.. పుట్టు మూగ, దివ్యాంగుడు. ఇతనికి నాలుగేళ్లుగా వికలాంగుల పింఛను ఆగిపోయింది. చచ్చుబడిన కాళ్లతో నడవలేని స్థితిలో కళ్లెదుటే కనిపిస్తున్నా.. జీవిత కాల దివ్యాంగ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడానికి అధికారులు కనికరం చూపడం లేదు. అయిదేళ్లకోసారి సదరం ధ్రువీకరణ పత్రం రెన్యూవల్ చేసుకొని వస్తేనే పింఛను పునరుద్ధరిస్తామని అధికారులు చెబుతున్నారు. జీవితకాల ధ్రువీకరణ పత్రం కోసం తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తోంది.పైడిపల్లిలో దివ్యాంగుల కోసం నిర్మించిన ఇళ్లలోకి వెళ్లేందుకు అనుమతించాలని.. కీర్తి వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ డా.సత్యశారదను కలిసి వినతిపత్రం అందజేశారు.

# బెజవాడలో మెట్రో సాధ్యమేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు నిర్మాణాన పనులకు ఆమోదం తెలిపింది. పదకొండు వేల కోట్ల రూపాయలతో తొలిదశ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి. విశాఖపట్నం నగరం కాస్మోపాలిటన్ సిటీ. అక్కడ ట్రాఫిక్ కూడా ఎక్కువే. విశాఖ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రజల నుంచి ఆదరణ లభించే అవకాశాలున్నాయి. జనాభా పరంగా, వచ్చి పోయే టూరిస్ట్ ల సంఖ్య ఆధారంగా అక్కడ మెట్రో రైలు సక్సెస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ విజయవాడలో మాత్రం మెట్రో రైలు ప్రాజెక్టు సక్సెస్ అవుతుందా? లేదా? అన్న దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. హైదరాబాద్ నగరంలోనే మెట్రో రైలుకు ఆక్యుపెన్సీ రేటు తక్కువగా ఉందని ఎల్ అండ్ టీ సంస్థ చెబుతుంది. హైదరాబాద్ నగరంలో కోటి మంది జనాభా ఉన్నారు. రోజూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చివెళ్లే వారి సంఖ్య లక్షల్లో ఉంటుంది. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో హైదరాబాద్ లో మెట్రో రైలు అవసరం అని గుర్తించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొంత వరకూ సక్సెస్ అయిందనే చెప్పాలి. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఐటీ కంపెనీలు కూడా ఇక్కడ ఉండటంతో ఎక్కువ రద్దీ ఉంటుంది. అయినా మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాద్ లో ఆశించినంత సక్సెస్ కాలేదని ఆ సంస్థ యాజమాన్యం చెబుతుంది. బెంగళూరు నగరంలోనూ మెట్రో రైలు ప్రాజెక్టు సక్సెస్ అయింది. విశాఖ టూరిజం ప్లేస్ కావడంతో... విశాఖపట్నంలోనూ పలు దశల్లో మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. విశాఖలో ఎక్కువ మంది జనాభా ఉన్నారు. ఎక్కువగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో పాటు కొన్ని ఐటీ కంపెనీలు కూడా ఉండటం, వ్యాపారానికి కేంద్రంగా ఉండటంతో విశాఖలో మెట్రో రైలు సక్సెస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశాఖపట్నంలో మూడు కారిడార్లలో మెట్రోరైలు ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. విశాఖ వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. విశాఖ నగరంలో నెలకొన్న ట్రాఫిక్ కు చెక్ పడుతుందని స్థానికులు కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడు కారిడార్లలో మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లయింది. మొత్తం 76.9 కిలోమీటర్ల మెట్రో రైలు ప్రాజెక్టుకు మొదటి దశలో ప్రభుత్వం ఒకే చెప్పింది. విజయవాడలో మాత్రం ఒకింత అనుమానంగానే కనిపిస్తుంది. ఎందుకంటే విజయవాడ నగరం అతి పెద్ద పల్లెటూరుగా పిలుస్తారు. దీంతో పాటు రాజధాని అమరాతి నిర్మాణం పూర్తవ్వడానికి ఎన్నేళ్లు సమయం పడుతుందో తెలియదు. సందర్శకుల సంఖ్య కూడా రోజుకు విజయవాడలో తక్కువగానే ఉంటుంది. ఎటు వెళ్లినా విజయవాడలో పది కిలోమీటర్ల దూరం మాత్రమే కావడంతో ఎక్కువ మంది సొంత వాహనాలపైనే ఆధారపడతారు. బిజినెస్ పరంగా చిన్న చిన్న వ్యాపారులు విజయవాడకు తరచూ వస్తుంటారు తప్పించి టూరిజం కేంద్రంగా మాత్రం చూడరు.

అందుకే ఇక్కడ మెట్రో రైలు ఎంత మేరకు సక్సెస్ అవుతుందన్నది మాత్రం సందేహంగానే కనిపిస్తుంది. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరూ, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ మూడు కారిడార్లలో మెట్రో రైలు నిర్మాణం చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తొలి దశకు సంబంధించి 1,152 కోట్ల రూపాయలతో భూసేకరణ చేయగా, మొత్తం 11,009 కోట్ల రూపాయల వ్యయంతో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నారు. మరి సక్సెస్ అవుతుందా? లేదా? చూడాల్సి ఉంది.

# నేడు అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం

**- అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవాన్ని**

(వాలంటీర్స్ దినోత్సవం) ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి, అభివృద్ధిలకు మద్దతుగా వాలంటీరిజాన్ని మెరుగుపరచడంతోపాటు... కష్టాల్లో ఉన్నవారిని ఎలాంటి లాభాపేక్ష లేకుండా రక్షించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న వారందరి సేవను గుర్తించుకునేందుకు ఈ దినోత్సవం జరుపబడుతుంది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1985, డిసెంబర్ 17 తేదీన చేసిన 40/212 తీర్మానంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన స్వచ్ఛంద దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. ఐక్యరాజ్య సమితి ఇందులో కీలకపాత్ర పోషిస్తుండగా, రెడ్‌క్రాస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వంటి అనేక ఎన్‌జిఒ సంస్థలు ఈ స్వచ్ఛంద సేవకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నాయి. దాదాపు 130 దేశాల్లో 86 ఫీల్డ్‌యూనిట్లతో ఐక్యరాజ్య సమితి వాలంటీర్ల సంఘం ఏర్పాటయింది. ఐక్యరాజ్య సమితి గుర్తించిన 7700 మంది వాలంటీర్లు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఏం జరిగినా అక్కడికి వెళ్ళి సేవలను అందిస్తారు. అంతేకాకుండా 2000వ సంవత్సరం నుండి ఐక్యరాజ్య సమితి ఆన్‌లైన్ వాలంటీర్ల విభాగం కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగంలో ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీషు భాషల్లో ఆన్‌లైన్‌లో సేవలందించే వాలంటీర్లు పనిచేస్తారు. ఐక్యరాజ్య సమితి 1997, నవంబరు 20వ తేదీన జరిపిన జనరల్ అసెంబ్లీలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కు జపాన్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన మేరకు 52/17 తీర్మానంతో 2001వ సంవత్సరం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవంగా ప్రకటించబడింది.

# నేడు ప్రపంచ మృత్తిక (నేల)దినోత్సవం

మానవాళి మనుగడలో 'నేల' పాత్ర అత్యంత కీలకం. మనుషులు, పశు పక్ష్యాదుల జీవనానికి అవసరమైన ఆహారాన్ని ఇది అందిస్తుంది. సారవంతమైన నేలలు అధిక ఆహార ఉత్పత్తులకు దోహదపడతాయి. కానీ, వివిధ కారణాల వల్ల నేలలు నిస్సారమవుతున్నాయి. రోజురోజుకూ అవి కోతలకు గురవుతున్నాయి. ఇది అనేక అనర్థాలకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో నేలలను సంరక్షించాల్సిన ఆవశ్యకతను గుర్తించిన ఐక్యరాజ్య సమితి 2013 నుంచి ఏటా డిసెంబరు అయిదున ప్రపంచ నేలల (మృత్తిక) దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం 'నేల కోతను అరికట్టి భూమి మీద జీవరాశిని కాపాడుదాం' అనే నినాదంతో ముందుకు సాగనుంది. 'ప్రపంచవ్యాప్తంగా నేల కోత దుష్ప్రభావాలు ఇటీవలి కాలంలో ప్రపంచ ఆర్థిక మాంద్యానికి కారణమవుతూ మానవాళి పురోగతికి ప్రతిబంధకంగా మారాయి.ఆయా దేశాల ప్రభుత్వాలు నేలకోతను అరికట్టే చర్యలను ప్రణాళికాబద్ధంగా, అత్యంత జాగరూకతతో అమలు చెయ్యాల్సిన సమయం ఆసన్నమైంది'.

# విజయనగరం రాజులకు గవర్నర్ గిరీ.. ?

**విజయనగరం :** పూసపాటి అశోక్ గజపతిరాజు.. రాష్ట్ర మాజీ మంత్రిగా , కేంద్ర మాజీ మంత్రిగా పనిచేసిన ఆయన పేరు రాష్ట్ర రాజకీయాల్లో తెలియని వారుండరు. రాజకీయాల్లో అవినీతి ఆరోపణలు లేని నాయకుడు.. టీడీపీ లాంటి 40 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీలో గత ఎన్నికల వరకు ఆయనే నంబర్ 2 గా కొనసాగారు. ఎన్టీఆర్ హయాంలోనూ.. తర్వాత చంద్రబాబు దగ్గర ఆయన మాట అంతలా చలామణి అయ్యేది. రాజకీయాల్లో అవినీతి మచ్చలేని నాయకులలో ముందు వరుసలో ఉండే పేరు అశోక్ గజపతిది.ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలన్నదే ఆయన ప్రాథమిక సూత్రం. మొన్నటి ఎన్నికల నుండి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ అశోక్ గజపతి గురించి చర్చ జరగని రోజు లేదంటే అతిశయోక్తి కాదు . రాజు గారికి రాజ్యసభ ఇస్తారంట కదా.. రాజుగారిని రాజ్యసభకి పంపించి కేంద్ర మంత్రిని చేస్తారంట కదా అనే చర్చ జరుగుతూనే ఉంది. రాజ్యసభ , కేంద్ర మంత్రి చర్చ నుండి ఇపుడు మరో చర్చ తెరమీదకి వచ్చింది.రాజు గారి నిజాయితీకి , ఆయన మేధస్సుకి గవర్నర్ గిరే సరైందనే అభిప్రాయం వ్యక్తమవుతోందట . ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఉన్న సాన్నిహిత్యంతో రాజుని అందలం ఎక్కించాలనే ఆలోచనలో ఉన్నారట . ప్రత్యక్ష రాజకీయాలనుండి తప్పుకున్నారు కాబట్టి గవర్నర్ అయితేనే ఆయనకి సరైన గౌరవం అని భావిస్తున్నారట . దానికి రాజ్యాంగంపై అశోక్ గజపతికి ఉండే గౌరవం కూడా ఒక కారణం అయిఉండవచ్చని అంటున్నారు. అలాంటి వ్యక్తే ఆపదవికి అర్హుడు అన్న చర్చ కూడా జరుగుతోందట.మరో పక్క ఈ పదవికి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేరు కూడా వినిపిస్తున్నప్పటికీ చంద్రబాబు, ఇతర సీనియర్లు, బీజేపీ నాయకులు సైతం అశోక్ వైపే మొగ్గు చూపుతున్నారట . మొదటి నుండి చంద్రబాబుకి రాజకీయాల్లో అశోక్ గజపతి అత్యంత సన్నిహితుడు .. వైశ్రాయ్ ఘటన నుండి చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం వరకు అశోక్‌గజపతి కూడా కీలక సూత్రధారే. అయినప్పటికీ ఏనాడూ నాకీ పదవి కావాలని , ఫలానా వాడికి ఫలానా పదవి ఇవ్వండి అని ఆయన అడగలేదన్న గౌరవం చంద్రబాబుకి ఉందంట.ముచ్చటగా మూడో సారీ మోడీ ప్రభుత్వం కేంద్రంలో కొలువుదీరడంలో టీడీపీ కీలక పాత్ర పోషించింది . అందుకు కృతజ్ఞతగా టీడీపీకి ఒక గవర్నర్ పోస్టు కేటాయించాలని యోచిస్తోందట మోడీ సర్కార్ .. కేంద్ర మంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతి రాజంటే మోడీకి కూడా ఎంతో గౌరవం. అందుకే అశోక్ గజపతి పేరు ప్రతిపాదిస్తే కేంద్ర పెద్దల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని చంద్రబాబు భావిస్తున్నారంట. గత ఎన్నికల్లో విజయనగరం ఎంపిగా పోటీ చేయాలని పార్టీ ఒత్తిడి తెచ్చినా .. కొత్తవారికి అవకాశం ఇవ్వాలని , తమ వయసుకి ఇక రాజకీయాలు సరైనవి కావని నిర్మొహమాటంగా చెప్పేశారు అశోక్ గజపతి . ఇప్పటికీ ఆయన కోరుకుంటే కేంద్రమంత్రి పదవి పెద్ద విషయం కాదంటారు.కానీ ఆయన ఏనాడూ పదవులకోసం వెంపర్లాడలేదు . పార్టీ లైన్ కూడా దాటలేదు . పార్టీ నిర్ణయం ఆయనకి శిరోధార్యం . ఆయన కుమార్తె అదితి ఎమ్మెల్యే అయినప్పటికీ ఆమె వ్యవహారాలలో ఇప్పటికీ తలదూర్చరు. అడిగితే సలహాలు ఇవ్వడం మాత్రమే ఆయనకి తెలుసు . తన కుమార్తె రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఆయన చెప్పిన మాటలు ఆయన మనస్తత్వానికి అద్దం పడతాయి. రాజకీయాలు అంటే చెత్త బుట్ట లాంటివని, అందులో కోతి గెంతులు వేస్తే ఆ చెత్త ఊరంతా పాకుతుందని వ్యాఖ్యానించారాయన. ఇలాంటి నేచర్ ఉండబట్టే ఇప్పటికీ గెలుపోటములతో సంబంధం లేకుండా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారనడంలో సందేహం లేదు.అదలా ఉంటే మరో చర్చ కూడా ఉంది . అశోక్ కి ఇప్పటికే టీటీడీ ఛైర్మన్ ఆఫర్ వచ్చిందని ఆయనే వద్దనుకున్నారనే ప్రచారం ఉంది . మానసాస్ ట్రస్ట్ కి ఛైర్మన్ గా ఉండడం , అందులో 108 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా ఉండడంతో ఆయన టీటీడీ పదవిని వద్దన్నారట . మరి ఇపుడు అదే రీజన్ తో ఒకవేళ నిజంగా గవర్నర్ పదవి ఆఫర్ వస్తే నో అంటారో లేక ఎస్ అంటారో అన్న చర్చ జరుగుతుంది. రాజుగారు రాజ్ భవన్ కి వెళ్తే మాత్రం ఆ పదవికి వన్నె తీసుకురావడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది

# సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం

**- ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం** నగరం సారధి నగర్ మామిళ్ళగూడెం లను అనుసంధానించే రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది . దాదాపు నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో పరిష్కారానికి మార్గం సుగమమైంది . పనులు పూర్తి కావడంతో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ , ఖమ్మం నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ , సాదు రమేష్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు , బోడేపూడి రంజిత్ కుమార్ , నాళం సతీష్ , సింగం అంజయ్య , బొజండ్ల సత్యనారాయణ , ౫ాని రాజి , తుపాకుల మధు , దయాల నాగేశ్వర్ రావు , అష్ర.శ్రీనాథ్ , రేగు లింగ స్వామి , శివ , ౫ాని జహీర్ , మన్నె ఉపేంద్రరావు , అల్లె సాయి కిరణ్ తదితరులు బ్రిడ్జిని పరిశీలించారు . త్వరలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు బ్రిడ్జిని ప్రారంభించనున్న నేపథ్యంలో తుమ్మల సూచన మేరకు పనులను మేయర్ , కాంగ్రెస్ నాయకులు , కార్పొరేటర్లు పరిశీలించారు . పనులు పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు .

# రఘురామ కేసులో ఏం జరుగుతోంది

**గుంటూరు :** తెలంగాణా ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులైన పోలీసు అధికారుల తరహాలోనే ఎపిలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న పోలీసు అధికారులు విదేశాలకు పారిపోవాలని చూస్తున్నారా? డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అందుకే ఆరోపణలు గుప్పిస్తున్నారా? మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా చూడాలని ఆర్ఆర్ఆర్ ఫిర్యాదు చేయడం అందుకేనా? కేసుల్లో నిందితులుగా ఉన్న ఐపీఎస్ లు ముందస్తు బెయిల్ పిటిషన్ లు దాఖలు చేసుకుంటున్నారు ముంబై నటి జత్వాని వేధింపుల కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన వైసీపీ హయాంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. పీఎస్ఆర్ ఆంజనేయులు కేవలం జత్వానినే కాదని.. ఎంతోమంది మహిళలను వేధించారని, తన మాట వినకపోతే ఎన్నో ఇబ్బందులు పెట్టేవారన్న ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఆయనను ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమించింది. తన ఉద్యోగాన్ని అడ్డుగా పెట్టుకుని ఆ అధికారి సాగించిన చీకటి బాగోతాలు ప్రభుత్వం మారాక బయటకు వస్తున్నాయి. అయినా ఆయనపై ఇప్పటి వరకు చర్యలు లేవఇక మరో ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్.. ఆంధ్రప్రదేశ్ లో మాజీ ఎంపీ, ప్రస్తుత డెప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు కేసు సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే రఘురామ కృష్ణ రాజుపై చేయి చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐడీ మాజీ అధికారి విజయ్ పాల్ అరెస్ట్ అయ్యారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఉన్న సునీల్ కుమార్ పై పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన విదేశాలకు పారిపోకుండా చూడాలని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తాజాగా పోలీసులను కోరారు.రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే సీఐడీ అదనపు మాజీ ఎస్పీ విజయ్ పాల్‌ను అరెస్ట్ చేశారు. మరికొంతమందిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. కస్టోడియల్ టార్చర్ కేసు దర్యాప్తులో వేగం పుంజుకుందని.. న్యాయం ఎప్పుడు జరుగుతుందన్నది తెలియాల్సి ఉందని ఆర్ఆర్ఆర్ అంటున్నారు.కస్టోడియల్ టార్చర్ కేసులో 5వ నిందితురాలు డాక్టర్ ప్రభావతి ఇప్పుడు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభావతి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో తాను ఇంప్లిడ్ అవుతానని ఆర్ఆర్ఆర్ ప్రకటించారు. కస్టడీలో తనను బాగానే చూసుకున్నారని ఇద్దరు వీఆర్వోల సమక్షంలో.. తాను స్టేట్మెంట్ ఇచ్చినట్లుగా తప్పుడు లెటర్ సృష్టించారని ఆయన మండిపడ్డారు.ఆ క్రమంలో ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా చూడాలని పోలీసులను రఘురామకృష్ణంరాజు కోరారు. విధినిర్వాహణలో ఉన్నప్పుడే విదేశాలకు వెళ్లి ఉల్లాసంగా? ఉత్సాహంగా గోల్ఫ్ ఆడిన ఘనుడని ఎద్దేవా చేశారు. ఆయనకు దుబాయ్‌లో వ్యాపారాలున్నాయని ఆరోపించారు. పీవీ సునీల్ కుమార్ తన ఇంట్లో పని చేసే వాళ్లు, సొంత మనుషులతో తనను తుద ముట్టించాలని చూశారని రఘురామ కృష్ణంరాజు ఆరోపణలు గుప్పిస్తున్నారుఆర్ఆర్ఆర్ కంప్లైంట్‌పై కేసు నమోదైనా ప్రధాన నిందితులు బయటే తిరుగుతున్నారు. పిఎస్ఆర్ ఆంజనేయులు లాంటి అధికారుల కేసుల గురించి అసలు పట్టించుకోని ప్రభుత్వం ఉప సభాపతిగా ఉన్న రఘురామరాజు కేసులో కూడా సీరియస్ యాక్షన్ తీసుకోకపోతుండటం చర్చనీయాంశంగా మారింది. మరి గత ప్రభుత్వంలో అక్రమాలు, దౌర్జన్యాలపై చట్టం తన పని తాను చేసుకుపోతుందంటున్న కూటమి ప్రభుత్వ పెద్దలు ఐపీఎస్‌ల అరెస్టులో జాప్యంపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు

**హైదరాబాద్ :** అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ అవుతోంది. ఇటు అధికార పక్షం, అటు విపక్షాలు కూడా అందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. డిసెంబర్ 9 నుంచి జరగనున్న వింటర్ సెషన్‌లో అపోజిషన్‌ను కార్నర్ చేసేందుకు అధికారి పార్టీ..ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో చర్చకు పెట్టబోతుందట. ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట. 52 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని కూడా చెప్పుకోవాలనుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. వీటితో పాటు విద్య, వైద్యం అన్ని శాఖల్లో జరిగిన అభివృద్ధిపై వివరిస్తారట.

అంతేకాదు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులు..వాటి వడ్డీలు ఇలా అన్ని లెక్కలు అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు పెడుతామంటున్నారు హస్తం నేతలు.అయితే ఈసారి అసెంబ్లీ సమావేశాలను గత సెషన్ కంటే బెటర్‌గా యూజ్ చేసుకోవాలని భావిస్తోంది ప్రతిపక్షం బీఆర్ఎస్. ఇప్పటికే ప్రభుత్వ విధానాలపై నిత్యం పోరాడుతూ ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తోంది గులాబీ పార్టీ. అసెంబ్లీ వేదికగా ఆరు గ్యారెంటీలపై గట్టి పట్టు పట్టాలని చూస్తుంది. రుణమాఫీలో లోపాలను వివరించడంతో పాటు ..ఇంకా ఎంతమందికి లోన్ మాఫీ కాలేదో లెక్కలతో సహా వివరించేందుకు రెడీ అవుతోందట.ఇక రైతుబంధుపై కూడా అసెంబ్లీ వేదికగా ప్రశ్నించాలని భావిస్తోంది బీఆర్ఎస్. గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలను ప్రస్తావించనున్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీపై కూడా నిలదీస్తామంటున్నారు గులాబీ నేతలు. పారిశ్రామిక విధానం, మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని బీఆర్ఎస్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.మరో ప్రతిపక్షం బీజేపీ కూడా అధికార పార్టీని నిలదీయాలని భావిస్తోంది.

ఇప్పటికీ ఆరు గ్యారెంటీలకు సంబంధించి.. 66 అబద్ధాలు అంటూ ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జ్‌షీట్‌ను కూడా విడుదల చేసింది బీజేపీ. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు.. తలా కొన్ని సబ్జెక్టులను తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వ్యూహం రచిస్తోంది కమలదళం.అయితే ప్రతిపక్షాలు ఏయే అంశాలు లేవనెత్తే అవకాశం ఉందో ఇప్పటికే ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగా సమాధానాలు, అవసరమైతే ఎదురుదాడికి కూడా వెనకాడొద్దని వ్యూహ రచన రెడీ చేస్తోందట.

బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా శ్వేతపత్రాలు విడుదల చేశారో..అవసరమైతే ఈసారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనే ఆలోచన కూడా చేస్తున్నారట కాంగ్రెస్ పెద్దలు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని..పదేళ్ల కాలంలో ఒక గ్రూప్-1ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని ఇలా వివిధ రంగాల్లో బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలని అనకుంటుందట కాంగ్రెస్ ప్రభుత్వం. పొలిటికల్‌గా కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసి విమర్శలు ఎక్కుపెట్టాలని ప్లాన్ సిద్ధం చేస్తుందట. ఇలా ఎవరి వ్యూహాలు వాళ్లకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి అసెంబ్లీ సెషన్ హాట్ హాట్‌గా కొనసాగే అవకాశం ఉంది. అయితే శాసనసభ సమావేశాలకు ప్రధాని ప్రతిపక్ష నేత, గులాబీ బాస్ కేసీఆర్ హాజరవుతారా లేదా అన్నది మాత్రం సస్పెన్స్‌గానే కొనసాగుతోంది.

# సంక్రాంతికి మాజీల ముహూర్తం

సంక్రాంతి వస్తున్నాం ' అనేది మన తెలుగు సినిమాల పోస్టర్ల పై కనిపించే మాట. అయితే ఇప్పుడు అది మన తెలుగు రాష్ట్రాల పాలిటిక్స్ కు కూడా యాప్ట్ గా మారిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని విపక్ష నేతలు కేసీఆర్, జగన్ లు సంక్రాంతి నుండి జనం బాట పట్టనున్నారు. అధికార పార్టీల తప్పులను ఎండ గడుతూ సమస్యలపై పోరాడుతాం అంటున్నారు. దీనితో పొలిటికల్ గా రెండు తెలుగు రాష్ట్రాల నేతలు సంక్రాంతి వైపు చూస్తున్నారు.సంక్రాంతి పండుగ ఎటు చూసిన సందడి వాతావరణం ఉంటుంది. గ్రామాలకు కొత్త శోభ వస్తుంది. అక్కడక్కడా కోళ్లపందేలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. ఇలా సంక్రాంతి హంగామా మనకు కనిపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇది ఇలా ఉంచితే ఏపీ, తెలంగాణలో పొలిటికల్ సందడి కూడా సంక్రాంతి నుండే ప్రారంభం కానుంది. రెండు చోట్ల రెండు ప్రధాన పార్టీల నాయకులు సంక్రాంతి నుండి గడపగడపకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఏపీలో ప్రతిపక్ష హోదా లేకున్నా, ఆ స్థాయి పార్టీ ఉన్నది మాత్రం వైసీపీనే. అలాగే తెలంగాణలో ప్రతిపక్ష హోదా కలిగి నిరంతరం అధికార పార్టీపై విమర్శలు సాగిస్తున్న పార్టీ బీఆర్ఎస్. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో ఒకరినొకరు ఆత్మీయంగా మెలిగారన్న విషయం బహిర్గతమే. అయితే ఏపీలో మాత్రం వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎన్నికల ఫలితాలలో కేవలం 11 సీట్లకే పరిమితం కావడంతో, మాజీ సీఎం జగన్ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు.తెలంగాణలో అయితే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని గద్దెదించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు ప్రజలు. ఇక్కడ కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ దారి పట్టారు. రెండు చోట్ల ఈ పార్టీల పరిస్థితి ప్రస్తుతం క్యాడర్ ను కాపాడుకొనే స్థితి ఉందని చెప్పవచ్చు. అందుకే కాబోలు ఏపీలో వైసీపీ అధ్యక్షుడు జగన్, తెలంగాణలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇద్దరూ ఇక ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అసలే జమిలీ ఎన్నికల ప్రచారం సాగుతున్న వేళ, ఎన్నికల వరకు ఆగకుండా నిరంతరం ప్రజల్లోకి ఉండాలన్నది వీరి ప్లాన్.అలా ప్రజల్లోకి వచ్చేందుకు సంక్రాంతి పండుగ రోజు వీరిద్దరూ, ముహూర్తం ఖరారు చేసుకున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే జగన్ తాను జిల్లాల పర్యటనకు వస్తానని ప్రకటించగా, కేసీఆర్ కూడా అదే తరహాలో ప్రణాళిక రూపొందిస్తున్నారట. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై ఉన్న ప్రధాన విమర్శ ఆయన ప్రజల్లోకి రారని. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ప్రజలతో కలిసే ప్రయత్నం చేయలేదని అందుకే ఓటమిపాలయ్యారు అనేది ఒక విశ్లేషణ. ఈ మాట బయటి వాళ్ళ నుండే కాదు పార్టీలోనూ అంతర్గతంగా వినిపిస్తుండడంతో ఆయన సంక్రాంతి నుంచి ప్రజల్లోకి రాబోతున్నారు. ఇప్పటికే తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం వచ్చి ఏడాది అయ్యింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు ప్రజామోదం పొందితే కొన్ని మాత్రం వివాదాస్పదమయ్యాయి. దానితో వాటిని బేస్ చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలనేది కేసీఆర్ ఆలోచన. పైపెచ్చు తెలంగాణలో విపక్షంగా ఃఖీూ బలంగానే ఉందిగతంలో జాతీయ రాజకీయాలంటూ కేసీఆర్ చేసిన ప్రయోగం విఫలం కావడంతో కొంతకాలం పాటు రాష్ట్ర రాజకీయాలకే పరిమితమయ్యే ఆలోచనలో కేసీఆర్ ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కెసిఆర్ పై అక్కడి ప్రజల్లో ఇమేజ్ ఇప్పటికీ బలంగానే ఉంది. ఒక్కసారి కేసీఆర్ బయటకు వస్తే క్యాడర్, నాయకులు పూర్తిస్థాయిలో యాక్టివ్ అయిపోతారు. తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ వర్సెస్ రేవంత్ ఎప్పుడూ సంచలనమే. ఏడాదికాలంగా కొంత ఇనాక్టివ్ గా ఉన్న కేసీఆర్ సంక్రాంతి నుండి ప్రజలతో మమేకమై మరోసారి తన ఫైర్ చూపించే ప్రయత్నంలో ఉన్నారు.కెసిఆర్ తో పోల్చుకుంటే ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరింత కష్టాల్లో ఉన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడం మాట అటుంచి ఏకంగా 151 నుండి 11సీట్లకు పరిమితం అయిపోయింది వైసిపి. ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదంటూ అటు అసెంబ్లీకి జగనూ వెళ్లడం లేదు.. పార్టీ ఎమ్మెల్యేలనూ పంపడం లేదు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నుండి పురంధ్రీశ్వరి గత జగన్ పాలనలో తప్పులను ఎండగడుతూ వస్తున్నారు.

మరోవైపు చెల్లెలు షర్మిల ఉండనే ఉంది. మాత్రం ఛాన్స్ దొరికినా జగన్ పై ప్రశ్నలతో విరుచుకుపడుతోంది ఆమె. వీటికి తాడేపల్లి నుండి వీడియోల ద్వారా సమాధానాలు ఇవ్వడమే గాని డైరెక్ట్ గా ప్రజలతో మమేకమయ్యే పని ఇంతవరకు చేయలేదు జగన్.అటు వైసీపీ, ఇటు బీఆర్ఎస్ పార్టీల అధినాయకులు జిల్లాల పర్యటనకు వస్తుండగా నాయకులు అందుకు తగ్గ రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారట. సంక్రాంతికి గ్రామాల్లో సందడి ఉంటే, వీరి పర్యటనలతో పొలిటికల్ సందడి కూడా స్టార్ట్ కాబోతోంది. ఏదిఏమైనా రాష్ట్రాలు వేరైనప్పటికీ వీరిద్దరూ మాజీ సీఎంలు కావడం, పార్టీల అధ్యక్షులు కూడా కాగా మరి వీరి పర్యటనల ఎఫెక్ట్ ఏమేరకు ఉంటుందో వేచిచూడాలి.

తెలుగు ప్రజలకు ఉండే సంక్రాంతి సెంటిమెంట్ గురించి అందరికీ తెలిసిందే. ఆ సెంటిమెంటును పట్టుకునే కెసిఆర్ జగన్ లు ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేయబోతున్నారు. ఇద్దరూ బలమైన నేతలే.. ఇద్దరికీ ఉన్న జనాకర్షణ కూడా పెద్దదే.అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎవరి స్ట్రాటజీ వర్కౌట్ అవుతుందో తెలియాలంటే కొంత కాలం ఆగాల్సిందే..!

# ములుగు కేంద్రంగా...

**సుమారు 200ఐఎ వరకు భూ ప్రకంపనలు**

**ములుగు** ములుగు కేంద్రంగా దాదాదపు 200 కిలోమీటర్ల మేరకు బుధవారం ఉదయం 07:27గం సమయంలో రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. గడచిన మూడు దశాబ్దాలలో... తెలుగు రాష్ట్రాల్లో ఈ స్థాయిలో భూకంపం రావడం ఇదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. గోదావరీ పరీవాహక ప్రాంతాల్లో, డక్కన్ పీఠ భూముల్లో భూకంపాలు ఏర్పడే అవకాశం అధికంగానే ఉంటుందని పేర్కొంటున్నారు నిపుణులు.




# తుది దశకు చేరిన 'ది గర్ల్ ఫ్రెండ్'

## - చిత్రటీంకు సుకుమార్ శుభాకాంక్షలు

రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే టీజర్ విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్ చూసిన అగ్ర దర్శకుడు సుకుమార్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రష్మిక క్లోజప్ షాట్స్, ఆమె హావభావాలు బాగున్నాయని, దర్శకుడు సరైన యాక్టర్స్‌ని సెలక్ట్ చేసుకున్నాడని సుకుమార్ అభినందించారు. ఈ చిత్రానికి కెమెరా.. కృష్ణన్ వసంత్, సంగీతం.. హేషమ్ అబ్దుల్ వాహబ్, సమర్పణ..అల్లు అరవింద్, నిర్మాణం.. గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్. ఇదిలావుంటే.. రష్మిక నటించిన తాజా చిత్రం 'పుష్ప-2' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. దీంతో పాటు ఆమె హిందీలో ఛావా, సికందర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# శోభిత.. చైతూ పెళ్లికి గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీరే...!



అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితతో జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది. ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్..ఉపాసన, మహేశ్ బాబు..నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహా పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు. పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై-శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ. 2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.

ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.

# పుష్ప.2కు రాంగోపాల్ వర్మ సెటైర్లు

## - ఇండ్లీ కథతో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు




ఏదో ఒక కామెంట్‌తో నెటిజన్లను ఓ వైపు ఆలోచింపజేస్తూనే.. మరోవైపు కొంత అయోమయానికి గురి చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటాడు రాంగోపాల్ వర్మ. ఈ క్రేజీ డైరెక్టర్ నెట్టింట ఏది పోస్ట్ చేసినా అది ట్రెండింగ్ టాపిక్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పుష్ప 2 రిలీజ్‌కు ముందు రోజు డిసెంబర్ 4న బెనిఫిట్ షో వేసుకునేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించాయి. ప్రతీ టికెట్ ధర రూ. 800 (జీఎస్టీ లేకుండా)కు పెంచుకునేందుకు అవకాశమిచ్చాయి. సమకాలీన పరిస్థితులపై తనదైన శైలిలో ట్వీట్స్ చేస్తూ వార్తల్లో నిలిచే వర్మ ఇప్పుడు పుష్ప 2 ది రూల్ ధరల పెంపుపై నెట్టింట జరుగుతున్న చర్చ నేపథ్యంలో పుష్ప 2 ఇడ్లీలు.. అంటూ ఓ కథను షేర్ చేస్తూ తనదైన శైలిలో సెటైర్లు వేశాడు. సుబ్బారావు అనే వ్యక్తి ఒక ఇడ్లీ హోటల్ పెట్టి.. ప్లేట్ ఇడ్లీల ధరను రూ. 1000గా పెట్టాడు. సుబ్బారావు అంత ధర పెట్టడానికి కారణం, వాడి ఇడ్లీలు మిగతావారి ఇడ్లీల కంటే చాలా గొప్పవని నమ్ముతున్నాడు. కానీ కస్టమర్‌కు సుబ్బారావు ఇడ్లీలు అంత వర్త్ అనిపించకపోతే, అతను సుబ్బారావు హోటల్‌కు వెళ్లడు. దీని వల్ల నష్టపోయేది సుబ్బారావు ఒక్కడే తప్ప, ఇంకెవ్వరూ కాదు. 'సుబ్బారావు ఇడ్లీల ధర సామాన్య ప్రజలకు అందుబాటులో లేదని ఎవరైనా ఏడిస్తే.. అది సెవెన్‌స్టార్ హోటల్ సామాన్యులకు అందుబాటులో లేదని ఏడ్చినంత వెర్రితనం'.. అప్పుడు లగ్జరీ కార్లపై, విలాసవంతమైన భవనాలపై, బ్రాండెడ్ బట్టలపై ఎలాంటి ఏడుపూ ఏడవనోళ్లు సినిమా టికెట్ ధరల మీదే ఎందుకు ఏడుస్తున్నారు..? వినోదం (ఎంటర్‌టైన్‌మెంట్) నిత్యావసరమా? ఇల్లు, తిండి, బట్టలు ఈ మూడింటి కన్నా ఎక్కువ అవసరమా?.. వర్మ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఎక్కువ రేట్ పెట్టి సినిమా చూడటం అనేది పర్సనల్ ఛాయిస్. మరి దీనిపై నెటిజన్లు, మూవీ లవర్స్ ఎలా స్పందిస్తారనేది చూడాలి.

# కాదేదీ సంగీతానికి అనర్హం

## - దోసె పెనపంపై శివమణి ప్రదర్శన



ప్రఖ్యాత డ్రమ్మర్ శివమణి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. డ్రమ్స్ వాయించడంలో ఆయన రూటే సపరేటు. అందుబాటులో ఉన్న దేని సాయంతో అయినా ఆయన అలవోకగా మ్యూజిక్‌ను వాయించగలరు. తాజాగా ఆయన దోశ తవాను డ్రమ్స్‌లా మార్చుకుని అందరినీ ఆకట్టుకున్నారు. బెంగళూరులోని ఐకానిక్ సౌత్ ఇండియన్ రెస్టారెంట్ విద్యార్థి భవన్‌ను శివమణి సందర్శించారు. అక్కడ అల్పాహారం ఆస్వాదించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కిచెన్‌లోకి వెళ్లిన శివమణి.. అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. దోశలు వేసే పెనంపై చిన్న కప్స్ సాయంతో సంగీతం వాయించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. 'శివమణి మ్యూజికల్ దోశ..', 'కాదేదీ సంగీతానికి అనర్హం' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా..

## - పవన్‌తో డైరెక్టర్ సుజిత్ ఓజీ సినిమా



ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. పోకిరి సినిమాలోని ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత ఈ డైలాగ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాడు యంగ్ డైరెక్టర్ సుజిత్. ఏ సినిమా అప్‌డేట్ అయినా షేర్ చేసే ప్లాట్‌ఫాంలలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సింది సోషల్ మీడియా. ఇటీవల కాలంలో సాధారణంగా హీరోలు, డైరెక్టర్లు తమ తమ సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేస్తూ అభిమానులను ఖుషీ చేస్తుంటారని తెలిసిందే. అయితే నెట్టింట (ఎక్స్‌లో)అకౌంట్ లేకున్నా సూపర్ క్రేజ్ ఉన్న అతికొద్ది యువదర్శకుల్లో టాప్‌లో ఉంటాడు సుజిత్. రన్ రాజా రన్ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగు దర్శకుడు ప్రభాస్‌తో సాహో తెరకెక్కించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు.ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ తెరకెక్కిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు. మొత్తానికి ఫైనల్‌గా అభిమానులతో నేరుగా టచ్‌లోకి వచ్చేందుకు ట్విటర్‌లోకి ఎంట్రీ ఇచ్చేశాడు సుజిత్. ఎక్స్ అకౌంట్ కవర్‌ఫొటోపై ఓజీ స్టిల్‌ను పెట్టుకొని అభిమానుల్లో నయా జోష్ నింపుతున్నాడు సుజిత్. ఈ సందర్భంగా సుజిత్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు మూవీ లవర్స్, నెటిజన్లు. ఇంతకీ ఎక్స్ ఖాతాలో సుజిత్ ఫస్ట్ పోస్ట్ ఏం పెడతాడన్నది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు. ఇదిలా ఉంటే మరోవైపు ఓజీ సినిమాతో ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. బుల్లెట్టు దిగిందా లేదా అనే డైలాగ్‌ను ఫుల్ ఫిల్ చేస్తాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్.

# నెత్తుడి పిడికిలి బిగించిన చిరంజీవి

## - శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్



ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. మరోవైపు దసరా ఫేం శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. అలా అప్‌డేట్ ఇచ్చేశారో లేదో..? సినిమా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు స్టన్నింగ్ ఫొటోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. మెగాస్టార్ చిరంజీవితో పిడికిలి బిగించిన స్టిల్‌ను షేర్ చేశాడు. బ్యాక్‌డ్రాప్‌లో చిరు, శ్రీకాంత్ ముఖాలను కనిపించకుండా.. నెత్తుటితో పిడికిలి బిగించిన స్టిల్‌ను హైలెట్ చేస్తూ తీసిన ఫొటోను ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. సినిమా వయోలెన్స్‌గా (హింసాత్మకంగా) ఉండబోతుందని ట్వీట్ చేశాడు. ఒక్క స్టిల్‌తో సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల ఓ వైపు నానితో రెండో సినిమాను డైరెక్ట్ చేస్తూనే.. మరోవైపు మెగాస్టార్ సినిమాను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు. ఈ ప్రాజెక్టులో చిరంజీవిని చాలా ఫ్రెష్ లుక్‌తో నయా అవతార్‌లో చూపించబోతున్నాడట.